www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3  సంచిక -108 గురువారం 17 జూలై 2025  ఎడిటర్ : మారేపల్లి అశోక్  పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## జమ్మూకశ్మీర్ కు పూర్తి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలి

### మోదీకి రాహుల్ గాంధీ, ఖర్గే లేఖ





ప్రధాని మోదీకి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. ఈ నెల 21న ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జమ్మూకశ్మీర్ కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కోరారు. లఢఖ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ కింద చేర్చాలని డిమాండ్ చేశారు. జమ్ముకశ్మీర్ కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని గతంలో మీరు హామీ ఇచ్చారని రాహుల్, ఖర్గే గుర్తు చేశారు. గత ఐదేళ్లుగా జమ్మూకశ్మీర్ ప్రజలు పూర్తి రాష్ట్ర హోదా కోసం డిమాండ్ చేస్తున్నారని అన్నారు. వారి అభ్యర్థన న్యాయసమ్మతమైనదని చెప్పారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్ర హోదా ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని... జమ్మూకశ్మీర్ విషయంలో ఆలస్యం చేయడంలో అంతర్యమేమిటని ప్రశ్నించాయి.

## నిన్నటి తరం ఆయుధాలతో నేడు విజయం సాధించలేం..

### ఆపరేషన్ సిందూర్‌పై సీడీఎస్ చౌహాన్ సంచలన వ్యాఖ్యలు



భారత సైన్యం ఆధునీకరణపై దృష్టి సారించాలన్న సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్

ఆధునిక యుద్ధ సన్నాహాల్లో సైబర్ దాడులు, డ్రోన్ ఆధారిత దాడులు కీలక పాత్ర పోషిస్తున్నాయని వ్యాఖ్య

మన శత్రువులు నిరంతరం కొత్త సాంకేతికతలను అవలంబిస్తున్నారన్న జనరల్ చౌహాన్

2లో

## 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయింది

: రేవంత్ రెడ్డి-చంద్రబాబు భేటీపై కేటీఆర్

ముసుగు వీడింది.. నిజం తేటతెల్లమయిందని కేటీఆర్ ట్వీట్

తెలంగాణ వ్యతిరేకిని గెలిపించినందుకు ప్రజలకు బూడిద మిగులుతోందని హెచ్చరిక

కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో తేలిపోయిందన్న కేటీఆర్



హైదరాబాద్ **జులై 16 ప్రజావినికిడి,**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. "ముసుగు వీడింది, నిజం తేటతెల్లమయింది.. 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయింది" అంటూ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.

"తెలంగాణ వ్యతిరేకిని ముఖ్యమంత్రిగా గెలిపించినందుకు నిధులు రాహుల్ గాంధీకి, నీళ్లు చంద్రబాబుకి... బూడిద తెలంగాణ ప్రజలకి!" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో



## జలవివాదాలకు ఉన్నతస్థాయి కమిటీ

### సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ

ఇచ్చిపుచ్చుకునే వాతవరనంలో చర్చలు జరిగాయన్న నిమ్మల

న్యూఢిల్లీ,**జులై 16 ప్రజావినికిడి,**

తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వరంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. మిగతా 2లో



## జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేసిన తెలంగాణ ప్రభుత్వం




31 జెడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఉన్నట్లు వెల్లడి

5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని వెల్లడి

12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులను గుర్తించినట్లు వెల్లడి

## ఏసీబీ వలలో పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీర్

లంచం తీసుకుంటుండగా కనకరత్నం పట్టివేత



## 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'కు మంత్రివర్గం ఆమోదం

కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్ర మంత్రివర్గం

శుభాంశు శుక్లాను అభినందిస్తూ తీర్మానం

మంత్రివర్గ సమావేశ వివరాలను వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ,**జులై 16 ప్రజావినికిడి,**

కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన' పథకానికి ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. మిగతా 2లో



## ప్రభుత్వానికి విపత్తుగా శాంతిభద్రతలు

ఫుల్ టైమ్ హెూంమంత్రి లేకపోతే ఏం జరుగుతుందో చూస్తున్నాం: కేటీఆర్ ఫైర్

24 గంటల్లోనే ఇద్దరు రాజకీయ నాయకులు హత్యకు గురయ్యారన్న కేటీఆర్

రాజకీయ ప్రత్యర్థులను వేధించడం కోసం అధికార యంత్రాంగం పని చేస్తోందని విమర్శ

2లో

## బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు

అపెక్స్ కమిటీ కాదు కనక ప్రస్తావించలే

కృష్ణా, గోదావరి జలాలపై ఉన్నతస్థాయి కమిటీ

టెలమెట్రీల ఏర్పాటుకు ఇరు రాష్ట్రాలు అంగీకారం

సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



న్యూఢిల్లీ**జులై 16 ప్రజావినికిడి,** తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపై చర్చించడానికి అధికారులు, ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర జలశక్తిశాఖ నిర్వహించిన సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఏపీ ప్రభుత్వం నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. మిగతా 2లో

# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

## ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం

**(మొదటి పేజీ తరువాయి)**
గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు– పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ– ఏర్పాటు– చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ– పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ– ఏర్పాటు– చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు– తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ– ఏర్పాటు– చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల



రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నా రన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ– నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు– చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే -టె-లిమెట్రీ- ఏర్పాటు-కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు– ఈ సమావేశం జరిగింది.

అయితే ఈ సమావేశంలో పోలవరం– బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు– తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ–ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ధి చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం.అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు– తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాజెక్ట్‌ల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.

# 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయింది

**(మొదటి పేజీ తరువాయి)**
ఇరు రాష్ట్రాల సమావేశంలో బనకచర్ల గురించి చర్చకు రాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుకాయించారని ఆరోపించారు. గురుదక్షిణగా గోదావరి జలాలను అప్పజెప్పటం కోసమే రేవంత్ రెడ్డి గద్దెనెక్కారా? అని నిలదీశారు. జై తెలంగాణ అనడానికి ఉన్న సిగ్గు.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హక్కులను చంద్రబాబుకి ధారపోయడానికి మాత్రం లేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.“కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో ఈరోజుతో తేలిపోయింది. నీ గురువుపై విశ్వాసం చూపించడానికి తెలంగాణ విధ్వంసం కావలసిందేనా? ఇంకెందుకు రెండు రాష్ట్రాలు, ఇద్దరు ముఖ్యమంత్రులు? నిన్ను ఎన్నుకున్న పాపానికి సరిహద్దులు చెరిపేయి. అప్పుడు తెలంగాణా మీద నీ అక్కసు చల్లారుతుందేమో! జై తెలంగాణా అనాల్సిన బాధ నీకు తప్పుతుందేమో!” అని రాసుకొచ్చారు.ఒక్క మాట గుర్తు పెట్టుకో... ఒక్క బొట్టు నీరు అక్రమంగా అప్పజెప్పినా, మరో పోరాటం చూస్తావని హెచ్చరించారు. “ప్రాంతేతరుడు మోసం చేస్తే తరిమి, తరిమి కొడతాం! ప్రాంతం వాడు మోసం చేస్తే ఇక్కడే పాతి పెడతాం! తెలంగాణను పీక్కుతింటున్న రాబందుల పని తప్పక పడతాం!” అని హెచ్చరించారు.

# బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు



**(మొదటి పేజీ తరువాయి)**
అజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చే ఉండదన్నారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ– కాదని చెప్పారు. తెలంగాణ హక్కులను కేసీఆర్ గతంలో ఏపీకి ధారాదత్తం చేశారు. ఆయన చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించింది. కేంద్రం ఎవరివైపూ మాట్లాడలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రిజర్వాయర్లు, కెనాల్స్ వద్ద యుద్ధప్రాతిపదికన టెలీమెట్రీలు ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై అనుమానాలున్నాయి. టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాం. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్రమే నిధులు కేటాయిస్తుందని చెప్పాం. వీటి ఏర్పాటుపై గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించింది. ఈ భేటీ– సందర్భంగా టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

# జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్, **జులై 16 ప్రజావినికిడి,**త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో ప్రభుత్వం జడ్పీటీ–సీ, ఎంపీపీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటన చేసింది .జడ్పీటీసీ, ఎంపీటీ–సీ స్థానాలను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జడ్పీటీ–సీ స్థానాలు.. 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు– తెలిపింది. 12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులు ఉన్నట్లు– పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూఎన్సీలు, మండల పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూన్సీ స్థానాల సంఖ్యను ఖరారు చేసింది. మొత్తం 566 జడ్పీటీసీ, మండల ప్రజా పరిషత్ స్థానాలు, అలాగే 5,773 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం చేసిందని చెప్పవచ్చు. ఈ స్థానాలు ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉన్నాయి. అయితే, ఈసారి జడ్పీటీ–సీ, ఎంపీపీ స్థానాల సంఖ్య 539 నుంచి 566కి పెరిగింది. ఇది 31 జిల్లా పరిషత్‌లలో నిర్వహించబడుతుంది. ఎంపీటీసీ స్థానాల సంఖ్య కూడా 5,817 నుంచి 5,773కి కొద్దిగా తగ్గింది.ఈ ఎన్నికలను ఆగస్టులో జడ్పీటీ–సీ, ఎంపీటీ–సీ స్థానాలకు, సెప్టెంబరులో గ్రామ పంచాయతీలకు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడానికి తీసుకున్న చర్యగా చెప్పవచ్చు. ఈ రిజర్వేషన్ విధానం కింద గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల యూనిట్లుగా, ఎంపీపీలు, జడ్పీటీ–సీలు జిల్లా యూనిట్లుగా, జడ్పీ ఛైర్పర్సన్‌లు రాష్ట్ర యూనిట్‌గా పరిగణించబడతాయి. ప్రభుత్వం ఈ రిజర్వేషన్‌ను అమలు చేయడానికి ఒక ఆర్డినెన్స్ జారీ చేయనుంది. దీనిని రాష్ట్ర గవర్నర్‌కు పంపించారు. ఈ ఆర్డినెన్స్ చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం హైకోర్టు, సుప్రీంకోర్టులో కేవియట్‌లను దాఖలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ ఎన్నికలు రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు కీలక పోటీ–గా ఉంటాయి. ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామీణ స్థాయిలో తమ పట్టును బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# ఏసీబీ వలలో పంచాయతీరాజ్ చీఫ్ ఇంజినీర్

### లంచం తీసుకుంటుండగా కనకరత్నం పట్టివేత

హైదరాబాద్ **జులై 16 ప్రజావినికిడి,**
తెలంగాణ పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కనకరత్నం ఏసీబీ వలలో చిక్కారు. డీఈ బదిలీ విషయంలో ఆయన రూ. 50వేలు డిమాండ్ చేశారు. లంచం డబ్బు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ ఏడాది మార్చి 31న కనకరత్నం పదవీవిరమణ పొందారు. అయితే, ప్రభుత్వం ఆయన పదవీకాలాన్ని మరో ఏడాదిపాటు– పొడిగిచింది. కాగా సొంత శాఖలోని డీఈ తాండూరు నుంచి వికారాబాద్‌కు బదిలీ చేయాలని కోరగా.. కనకరత్నం రూ.50వేలు లంచం అడిగారు. దీంతో డీఈ ఏసీబీని ఆశ్రయించారు. దీంతో కనకరత్నం లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పంచాయతీ రాజ్ కార్యాలయంతోపాటు– కేపీహెచ్‌బీ కాలనీలోని ఆయన నివాసంలోనూ సోదాలు నిర్వహించారు. భారీగా నగదు, ఆస్తులు గుర్తించినట్లు తెలుస్తోంది. అనంతరం కనకరత్నంను అరెస్టు చేసినట్లు– ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ వెల్లడించారు.



# జగన్ క్వాష్ పిటిషన్‌పై విచారణ వాయిదా

### సింగయ్య మృతి కేసులో తమపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టివేయాలన్ పిటిషన్లు

### మరో రెండు వారాలకు విచారణను వాయిదా వేసిన హైకోర్టు

అమరావతి,**జులై 16 ప్రజావినికిడి,**
వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై నిన్న హైకోర్టులో విచారణ జరిగింది. సింగయ్య మృతి కేసులో తమపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టివేయాలని వైఎస్ జగన్‌తో సహా పలువురు వైసీపీ నేతలు హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.ఇప్పటికే ఈ కేసు దర్యాప్తుపై ఉన్నత న్యాయస్థానం స్టే విధించింది. నిన్నటి విచారణ సమయంలో వాదనలు వినిపించేందుకు సమయం కావాలని ప్రభుత్వం తరపు న్యాయవాది కోరడంతో విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.
కాగా, వైఎస్ జగన్ పల్నాడు పర్యటనలో వైసీపీ కార్యకర్త సింగయ్య ప్రమాదవశాత్తు కారు కిందపడి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఈ ఘటనపై వైఎస్ జగన్‌తో పాటు కారు డ్రైవర్, పలువురు వైసీపీ నేతలను నిందితులుగా చేర్చి పోలీసులు కేసు నమోదు చేశారు.

# ప్రభుత్వానికి విపత్తుగా శాంతిభద్రతలు

హైదరాబాద్ **జులై 16 ప్రజావినికిడి,**
మలక్ పేట్ లో సీపీఐ నేత చందునాయక్ ను దుండగులు తుపాకీతో కాల్చి చంపిన సంగతి తెలిసిందే. మరోవైపు మెదక్ జిల్లాలో కాంగ్రెస్ నేత, పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అనిల్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
రాష్ట్ర యంత్రాంగం మొత్తం వ్యక్తిగత ప్రతీకార రాజకీయాల కోసం, రాజకీయ ప్రత్యర్థులను వేధించడం కోసం పని చేస్తే ఏం జరుగుతుందో చూస్తున్నామని కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి ఫుల్ టైమ్ హోంమంత్రి లేకపోతే ఏం జరుగుతుందో చూస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి, ఆయన సోదరులు రాష్ట్రాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని నడిపిస్తే ఏం జరుగుతుందో చూస్తున్నామని అన్నారు. ఎలాంటి అనుభవం, అవగాహన లేని వ్యక్తి సీఎం కుర్చీలో కూర్చుంటే ఏం జరుగుతుందో చూస్తున్నామని ఎద్దేవా చేశారు.
బీఆర్ఎస్ హయాంలో శాంతిభద్రతల పర్యవేక్షణలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా ఉండేదని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ హయాంలో 24 గంటల్లోనే ఇద్దరు రాజకీయ నాయకులు హత్యకు గురయ్యారని అన్నారు. క్షీణిస్తున్న శాంతిభద్రతలు, అభద్రతాభావం రేవంత్ ప్రభావానికి ఓ విపత్తుగా మారిందని చెప్పడానికి ఇది ఒక స్పష్టమైన ఉదాహరణ అని చెప్పారు.

# నిన్నటి తరం ఆయుధాలతో నేడు విజయం సాధించలేం..

### ఆపరేషన్ సిందూర్‌పై సీడీఎస్ చౌహాన్ సంచలన వ్యాఖ్యలు

ఆధునిక యుద్ధ సవాళ్లను ఎదుర్కోవడానికి సంప్రదాయ ఆయుధాలు సరిపోవని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. భారత సైన్యం అత్యాధునిక సాంకేతికత, ఆధునిక యుద్ధ వ్యూహాలను అవలంబించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ మేరకు గతంలో ‘ఆపరేషన్ సిందూర్’ను ఉదహరిస్తూ ఆధునిక సాంకేతికత ప్రాముఖ్యతను వివరించారు.
మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన ఒక రక్షణ సదస్సులో అనిల్ చౌహాన్ మాట్లాడుతూ.. సైన్యం ఆధునీకరణపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. “ప్రస్తుత యుద్ధాలను గత కాలపు ఆయుధాలతో గెలవడం సాధ్యం కాదు. ఆధునిక యుద్ధం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ టెక్నాలజీ, సైబర్ వార్‌ఫేర్, అధునాతన ఆయుధ వ్యవస్థలపై ఆధారపడి ఉంటుంది. ఆపరేషన్ సిందూర్ వంటి కార్యకలాపాలు ఈ వాస్తవాన్ని స్పష్టంగా చూపించాయి” అని ఆయన అన్నారు. ఈ ఆపరేషన్ విజయం ఆధునిక యుద్ధ పద్ధతులు, సాంకేతికత ప్రాముఖ్యతను రుజువు చేసిందని జనరల్ చౌహాన్ పేర్కొన్నారు.
ఆధునిక యుద్ధ సన్నాహాల్లో సైబర్ దాడులు, డ్రోన్ ఆధారిత దాడులు, ఇంటెలిజెన్స్ ఆధారిత కార్యకలాపాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని జనరల్ చౌహాన్ తెలిపారు. భారత సైన్యం ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి తన సామర్థ్యాలను నిరంతరం అప్‌గ్రేడ్ చేసుకోవాలని, అందుకు ప్రభుత్వం, రక్షణ పరిశోధన సంస్థల సహకారం అవసరమని పేర్కొన్నారు. “మన శత్రువులు నిరంతరం కొత్త సాంకేతికతలను అవలంబిస్తున్నారు. మనం కూడా వాటికి తగ్గట్టుగా ముందుకు సాగాలి. ఆపరేషన్ సిందూర్ లాంటి విజయాలు మన సామర్థ్యాన్ని చూపిస్తాయి. కానీ మనం ఇంకా చాలా ముందుకు వెళ్లాలి” అని ఆయన అన్నారు.భారత సైన్యం ఇటీవల డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీవో) సహకారంతో అత్యాధునిక డ్రోన్ టెక్నాలజీ, సైబర్ రక్షణ వ్యవస్థలను అభివృద్ధి చేస్తోంది. జనరల్ చౌహాన్ ఈ ప్రయత్నాలను ప్రశంసిస్తూనే, రక్షణ బడ్జెట్‌లో సాంకేతిక పరిజ్ఞానానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

# ‘పీఎం ధన్ ధాన్య కృషి యోజన’కు మంత్రివర్గం ఆమోదం

**(మొదటి పేజీ తరువాయి)**
2025–26 నుంచి ఆరేళ్ల కాలానికి ఈ పథకం 100 జిల్లాలను కవర్ చేసేలా ప్రణాళిక రూపొందించారు.వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను పెంచడం, పంటల్లో వైవిధ్యీకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పంట కోత తర్వాత గ్రామస్థాయిల్లో దిగుబడులను నిల్వ చేయడానికి గోదాముల సదుపాయం, నీటి పారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, రుణ లభ్యతను సులభతరం చేయడం వంటి లక్ష్యాలతో పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని రూపొందించారు. 11 శాఖల్లోని 36 పథకాలు, రాష్ట్రంలోని ఇతర పథకాలు, ప్రైవేటు రంగంతో స్థానిక భాగస్వామ్యం ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తారు.కేంద్ర మంత్రివర్గ సమావేశంలో మరికొన్ని నిర్ణయాలు కూడా తీసుకున్నారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ఎన్టీపీసీకి రూ. 20 వేల కోట్ల పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అంతరిక్ష కేంద్రంలో 18 రోజులు గడిపి విజయవంతంగా భూమికి తిరిగి వచ్చిన శుభాంశు శుక్లాను అభినందిస్తూ తీర్మానం చేశారు.

# మా కూటమి గెలుస్తుంది..

### నేనే ముఖ్యమంత్రిని అని బీజేపీ చెప్పింది: పళనిస్వామి

**వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు**

**గెలిచిన కూటమికి తమ పార్టీయే నాయకత్వం వహిస్తుందన్న పళనిస్వామి**

**అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయనున్న బీజేపీ, అన్నాడీఎంకే**



తమిళనాడులో వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమి విజయం సాధిస్తుందని, తానే ముఖ్యమంత్రి అవుతానని బీజేపీ స్పష్టం చేసిందని అన్నాడీఎంకే నాయకుడు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామి అన్నారు.తమిళనాడులో 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్నందున బీజేపీకి అన్నాడీఎంకే ఒక షరతు విధించింది. ఎన్నికల్లో గెలిస్తే తమ పార్టీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని బీజేపీకి స్పష్టం చేసింది.ఈ క్రమంలో పళనిస్వామి మాట్లాడుతూ, కూటమి గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కూటమికి తమ పార్టీనే నాయకత్వం వహిస్తుందని ఆయన అన్నారు. ఇది తన నిర్ణయమని కూడా పేర్కొన్నారు. తానే ముఖ్యమంత్రి అవుతానని బీజేపీ కూడా ప్రకటించిందని వెల్లడించారు. అంతకుమించి ఇంకేం కావాలని ఆయన ప్రశ్నించారు.2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో, 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, అన్నాడీఎంకే కలిసి పోటీ చేశాయి. అయితే జయలలితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అన్నామలై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటే తాము ఎన్డీయేలో ఉండబోమని 2023లో అన్నాడీఎంకే ప్రకటించింది. గత లోక్ సభ ఎన్నికల్లో వేర్వేరుగా పోటీ చేయడం వల్ల డీఎంకేకు లాభం చేకూరింది. ఇటీవల అన్నామలైని సారథ్య బాధ్యతల నుంచి తొలగించిన బీజేపీ, అన్నాడీఎంకేతో కలిసి వెళ్లాలని నిర్ణయించుకుంది.

## తెలంగాణ సంస్కృతి సాహితి బుక్ ఆఫ్ రికార్డు 2025 మెతుకు ఉప్పలయ్య కు జాతీయ పురస్కారం..



**ప్రజావినికిడి, (మల్కాజ్ గిరి):** తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించిన జాతీయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో రామబ్రహ్మం నగర్ ఓల్డ్ నేరేడ్ మెట్ విలేజ్ మల్కాజిగిరి పట్టణానికి చెందిన మెతుకు ఉప్పలయ్య కు సామాజిక సేవ రంగంలో చేస్తున్న కృషిని గుర్తించి తెలంగాణ సంస్కృతి సాహితి బుక్ ఆఫ్ రికార్డు 2025 జాతీయ పురస్కారం సత్కారంతో సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గౌరీ శంకర్ మాచవరంతో పాటు సినిమా డైరెక్టర్ సేనాపతి,తెలంగాణ స్టేట్ అడ్వకేట్ జెఎసి కన్వీనర్ మంజుల, బి.సి.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొండ లలిత, హైకోర్టు అడ్వకేట్ అండ్ సోషల్ వర్కర్ స్వరలత, సమాచార హక్కు చట్టపరిరక్షణ కమిటి తెలంగాణ అనిత, ఉమెన్స్ స్కిల్ డెవలప్ మెంట్ ఆత్మ నిర్భర్ కాంచన్ జోషి,జై భీమ్ పార్టీ స్టేట్ ప్రెసిడెంట్ ఉమాదేవి,తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి తిరుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ పట్టణ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత చెంది తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం షాద్ నగర్ పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలోనీ వారి స్వగృహంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి జర్నలిస్టులు భాస్కర్ టీయూడబ్ల్యుజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు, రమేష్ టియు డబ్ల్యు జె (ఐ జె యు) కార్యదర్శి రంగారెడ్డి జిల్లా,శ్రీనివాస్ టీయూడబ్ల్యుజే (ఐజేయు) షాద్ నగర్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు,విష్ణు 6టీవీ ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా కలిసి తిరుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీడియా ప్రతినిధులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ తోపాటు పూల మాలలు,శాలువాలతో తిరుపతిరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని,నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలి..

**ఫరూఖ్ నగర్ టీఎస్ యుటిఎఫ్ శాఖ డిమాండ్..**

**డిప్యూటేషన్ల రద్దు పైఎంఈఓ మనోహర్ కు వినతి పత్రం అందజేసిన టిఎస్ యుటిఎఫ్..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఫారుక్ నగర్ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు,ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మౌఖిక డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని ఫరూఖ్ నగర్ మండల టిఎస్ యుటిఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల డిప్యూటేషన్,సర్దుబాటుల అంశాలను సంబంధించి ఫరూఖ్ నగర్ మండల ఎంఈఓ మనోహర్ కు స్థానిక టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ నేతలు బుధవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పరువులు మాట్లాడుతూ,డిప్యుటేషన్ల ద్వారా విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని దీనిని అరికట్టాలని వారు కోరారు.అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ వెలజర్ల పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల ఉత్తర్వులను రద్దు చేయాలని,అక్కడి విద్యార్థులకు జరుగుతున్న నష్టాన్ని నివారించాలని వారు కోరారు. ఉపాధ్యాయుల సర్దుబాటును విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తికి తగిన విధంగా సవరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ నేతలు ఎన్ నరసింహులు,బి సత్యం,ఎస్ మహేష్,కృష్ణ,బాలయ్య తదితరులు ఉన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట..

**సమాజ అభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర.. గ్రామీణ వ్యవస్థలో మహిళా సంఘాల పాత్ర అభినందనీయం..**

**నిరంతరం శ్రమించే తత్వం కలెక్టర్ ప్రావీణ్యకే సొంతం సిగాచి పరిశ్రమ ఘటనలో కలెక్టర్ ప్రావీణ్య శ్రమ ప్రశంసనీయం..**

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరులో ఘనంగా ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు..**

**మహిళా సంఘాలకు 58 కోట్ల 24 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కుల పంపిణీ.. 11 కోట్ల 8 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ..**

**ప్రమాదాల్లో మృతి చెందిన మహిళా సమైక్య సభ్యుల కుటుంబాలకు 12 లక్షల రూపాయల భీమా పత్రాల అందజేత..**

**ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,ఎమ్మెల్సీ అంజిరెడ్డి.. భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళా సమైక్య సభ్యులు..**






పటాన్చెరు ప్రజావినికిడి,(పటాన్చెరు):
గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు సృష్టించి.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా సమైక్య సంఘాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత అందిస్తోందని.. ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు.
పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 618 మహిళ సమైక్యలకు 58 కోట్ల 24 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు, 4255 మహిళ సమైక్య గ్రూపులకు మంజూరైన 11 పోట్ల ఎనిమిది లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను ఆయా గ్రూపులకు అందజేశారు.వివిధ కారణాలతో మృతి చెందిన ఐదుగురు మహిళా సమైక్య సంఘాల సభ్యురాల కుటుంబాలకు 12 లక్షల 50 వేల రూపాయల విలువైన ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో 7 వేలకు పైగా మహిళా సమైక్య గ్రూపులు పనిచేయడం సంతోషకరమన్నారు. ఒక మహిళ చదువుతోపాటు ఆర్థిక క్రమశిక్షణ,ఆర్థిక స్వాతంత్రం కలిగి ఉంటే ఆ కుటుంబం ఉన్నత స్థాయికి చేరుకుంటుందని.. ఇందుకు మహిళా సమైక్య సంఘాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని తెలిపారు.
ఒక్కొక్క రూపాయి పొదుపు చేసుకుంటూ లక్షల రూపాయల రుణ సౌకర్యం పొందుతూ కిరాణా దుకాణం మొదలుకొని పెట్రోల్ బంకులు నడిపే స్థాయికి మహిళా సంఘాలు చేరుకోవడం వారి కృషికి తార్కానమని అన్నారు.ప్రపంచాన్ని మార్చే గొప్ప శక్తి మహిళలకు మాత్రమే ఉందని తన తల్లి ఎప్పుడు చెబుతూ ఉండేదని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. భగవంతుడు సైతం మహిళలకు ప్రణమిల్లాల్సిందేనని తెలిపారు.
ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాలు వినియోగం రోజురోజుకీ పెరుగుతోందని..ప్రతి మహిళా వీటి కట్టడిలో కీలక పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు.
నిరంతరం శ్రమించే తత్వం కలెక్టర్ ప్రావీణ్యకే సొంతం.. ప్రపంచవ్యాప్తంగా సంచలం సృష్టించిన సిగాచి పరిశ్రమ దుర్ఘటన అంశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చూపించిన ప్రతిభ ప్రతి ఒక్కరి ప్రశంసలు అందుకుందని..ఇటు ప్రభుత్వానికి అటు బాధితులకు మధ్య సమన్వయం చేసుకుంటూ 15 రోజులపాటు 18 గంటల చొప్పున పని చేస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలిచిందని ఎమ్మెల్యే జిఎంఆర్ కొనియాడారు. మృతుల కుటుంబాలతోపాటు బాధితుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలిచిందని అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజ, డి ఆర్ డి ఏ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్,పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, ఎంపీడీవోలు, తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్,ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,మహిళా సమైక్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# సమాజంలో గౌరవం,ఉన్నత స్థానం చదువుతోనే సాధ్యం..

**అందే బాబయ్య బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..**

**బడుగు బలహీన వర్గాల ఆణిముత్యం, విద్యార్థిని వైష్ణవి..బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంకనోళ్ల వెంకటేష్..**

**అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ చదువులో రాణించాలి..బీజేపీ రాష్ట్ర యువ నాయకులు వంశీకృష్ణ..**

**ఐఐటీ లో సీటు సాధించిన విద్యార్థిని వైష్ణవి ను అభినందించిన బీజేపీ నాయకులు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ నియోజకవర్గంలోని కిషన్ నగర్ గ్రామానికి చెందిన వైష్ణవి 10 %త్ర% లో 576 మార్కులతో ఐఐటీలో సీటు సాధించిన మొగిలిగిద్ద పాండు,శివలీల ల కూతురు వైష్ణవి ని అభినందించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య వంశీకృష్ణ,ఎంకనోళ్ల వెంకటేష్, బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు విట్యాల నర్సింహ ఆధ్వర్యంలో అభినందించడం జరిగింది.
కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల సురేష్,శివ శంకర్,కృష్ణా,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.అందే బాబయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజంలో గౌరవం మర్యాద,ఉన్నత స్థానం ఒక్క చదువుతూనే సాధ్యమని, చదువుకుంటే దేనైన సాధించవచ్చు అని తెలిపారు.ఆర్థిక అసమానతలు చదువు తోనే దూరం అవుతాయి అని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒక అమ్మాయి పదో తరగతిలో అధ్యధిక మార్కులు సాధించి ఐఐటీలో సీటు సాధించడం అంటే మామూలు విషయం కాదని,విద్యార్థిని వైష్ణవి ని ప్రోత్సహించిన తల్లితండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఒక పేద కుటుంబం నుంచి, ఎంతో కష్టపడి చదువుకొని ఐఐటీలో సీటు సాధించిన వైష్ణవిను అందరూ అమ్మాయిలు ఆదర్శంగా తీసుకోవాలని, చదువుకు కొలమానం లేదని,కష్టపడి చదువుకుంటే విజయాలు తమంతట తామే వరిస్థాయి అని, కాబట్టి ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని అలాంటి వారికి మేము కూడా తోడుగా వారి అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు.వంశీకృష్ణ,ఎంకనోళ్ల వెంకటేష్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, చదువుకంటేఈ ప్రపంచంలో ఎక్కడైనా గౌరవంగా బ్రతకవచ్చు అని మనిషికి పేదరికం,కులం,డబ్బు ఇవేవీ శాశ్వితం కావని ఒక్క చదువుతూనే దేనైన శాసించే శక్తి, ఆర్థిక అసమానతలు లేని సమాజం నిర్మాణం సాధ్యం అవుతుందని అన్నారు.
ప్రపంచ మేధావి గా గుర్తించబడ్డ,భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను గుర్తించింది కూడా ఒక చదువే అని, చదువుతూనే దేనైన సాధించవచ్చని,ఈ ప్రపంచంలో కొనలేనిది ఏది అయినా ఉంది అంటే అది ఒక చదువే అని తెలిపారు
విద్యార్థిని వైష్ణవి కష్టపడి చదువుకొని ఐఐటీలో సీటు సాధించిన ఈ అమ్మాయిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, మరియు ప్రోత్సహించిన వారి తల్లితండ్రులను ప్రత్యేకంగా అభినందించారు.

# పటేల్ రోడ్ మెయిన్ రోడ్డుకు మహర్దశ

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో 9మీటర్ల వెడల్పు సీసీ రోడ్డు..**

**పనులను పరిరక్షించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే చెన్నయ్య,మజీ చైర్మన్ విశ్వం**

**ఎమ్మెల్యే నిర్ణయం పై మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం హర్షం..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ పట్టణంలోని పటేల్ రోడ్డు ప్రముఖ రహదారి మెయిన్ రోడ్డు ను 9 మీటర్ల వెడల్పుతో సీసీ రోడ్డు నిర్మించడానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిర్ణయం తీసుకున్నారు.మొదట నాలుగున్నర మీటర్ల రోడ్డును అధికారులు మంజూరు చేయగా ఒక కోటి రూపాయలు నిధులతో దీనిని నిర్మించేందుకు ముందుకు వచ్చారు అయితే..మారుతున్న పరిణామాలు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య,మజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం తదితరులు కలిసి సమస్యను వివరించారు దీంతో ఎమ్మెల్యే శంకర్ దీని పరిశీలించి తొమ్మిది మీటర్ల వెడల్పుతో రోడ్డు వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీనికి సంబంధించి అదనపు నిధులను కూడా మంజూరు చేసేందుకు అంగీకరించారు.షాద్ నగర్ పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య ఆధ్వర్యంలో పటేల్ రోడ్ ప్రధాన రోడ్డు విస్తరణ పనులను స్వయంగా బుధవారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం అప్ప,పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య,సీనియర్ నాయకులు మన్నే రవి, యువ నాయకులు నీరటి వాసు, రాజమోని జగదీశ్వర్, రాజమోని నర్సింగ్ రాజ్,సుంకర సత్యనారాయణ, రాజమోని యాదగిరి, మన్నే పార్థు,అఫ్జల్ బాయ్,మార్కెట్ ఖలీమ్,దేవగిరి గణేష్,మున్సిపల్ అధికారులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సంగెం గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ నియోజకవర్గంలో కేశం పెట్ మండలం సంగెం గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,అనంతరం గ్రామస్తులు పెద్దఎత్తున వీర్లపల్లి శంకర్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యదయ్య యాదవ్,మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరశం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,నేతలు రఘునాయక్ ఇబ్రహీం,వినయ్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి అనుసుయా,సురేష్ రెడ్డి,పల్లె ఆనంద్ కుమార్,గిరి,మధు యదయ్య,భాస్కర్ గౌడ్,రఘు గౌడ్, కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ కమిటీలు రద్దు చేయండి: టీజేఎస్ఎస్..

నిబంధనలు కఠిన తరం చేయండి జర్నలిజాన్ని కాపాడండి..

10 పాసై,జర్నలిజం చేసిన వాళ్ల అందరికీ పరీక్షలు పెట్టి అక్రిడేషన్ జారీ చేయండి..

టోల్గేట్ ల వద్ద రిపోర్టర్లకు ఉచిత ప్రయాణం కల్పించండి..

అనారోగ్యానికి గురైన రిపోర్టర్ల ఆసుపత్రి బిల్లులో సగం అకాడమీ భరించాలి..

మరణించిన జర్నలిస్టు కుటుంబానికి 5 లక్షలు ఎక్స్‌షియా ఇవ్వాలి..

అక్రిడేషన్ జారీలో 20 శాతం మంది రిపోర్టర్లకే న్యాయం జరుగుతుంది..

80 శాతం అక్రిడేషన్ కార్డులు అనర్హులకు ఇచ్చి పక్కదారి పడుతున్నాయి..

అక్రిడేషన్ కార్డులు అమ్ముతున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోండి..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత అక్రిడేషన్ కార్డులు రాకపోవడంపై తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఆందోళన వ్యక్తం చేసింది.అదే కాకుండా గత ప్రభుత్వంలో అక్రిడేషన్ కార్డు జారీలో అనేక అవకతవకలు జరిగాయని ప్రస్తుతం మీ ఆధ్వర్యంలో అలాంటి ఆవకాతవాకాలకు అవకాశం ఇవ్వకుండా పారగదర్శకంగా సమాచార శాఖ నియమ నిబంధనల ప్రకారము అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం తరఫున ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కోరారు. గత ప్రభుత్వంలో అక్రిడేషన్ కమిటీలు అంటూ పెట్టి అక్రిడేషన్ కార్డులను ఆయా కమిటీల సభ్యులకు ఇచ్చుకొని నిజమైన జర్నలిస్టులకు ఇవ్వకుండా తప్పుదోవ పట్టించి అర్హత లేని వాళ్లకు అక్రిడేషన్ కార్డులు జారీ చేసినారు ఇదే కాకుండా జర్నలిజం విద్య చదివిన వాళ్లకు కూడా అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుండా తమ యూనియన్ లో ఉన్న వారికే ఇప్పించుకున్నారు. ఇది తెలంగాణలో అనేక జిల్లాలలో జరిగిన పరిస్థితి.నిజమైన జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో అన్యాయం జరిగింది. ఇదే కాకుండా కొన్ని పత్రిక యజమాన్యాలు అంగట్లో సరుకు లాగా అక్రిడేషన్ కార్డులను 20వేల నుండి 50 వేల వరకు అమ్ముకున్నారని కొన్ని పత్రిక యజమాన్యాలు అక్రిడేషన్ కార్డులు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని ఇప్పటికీ ఇప్పించలేదన్నారు. ఇలా అక్రిడేషన్ కార్డుల కోసం అవినీతి బాగా జరుగుతుంది అందుకోసమే డిపిఆర్ఓల సమక్షంలో పదవ తరగతి పాసైన రిపోర్టర్ నుండి జర్నలిజం డిగ్రీ చదివిన రిపోర్టర్ల వరకు రాత పరీక్షలు నిర్వహించి పాసైన వాళ్లకు మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని దానితో నిజమైన జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని అంగట్లో ఇష్టరాజ్యంగా అక్రిడేషన్ల జారీ జరగదని సూచించారు. అక్రిడేషన్ కార్డులు అమ్ముకోవడం వల్ల నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు లభించక చాలా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొబ్బరి బొండాలు అమ్మే వ్యక్తులకు,వాహనాలు రిపేర్ చేసే వ్యక్తులకు చివరికి సర్పంచులకు కూడా గత ప్రభుత్వంలో అక్రిడేషన్ కార్డులు జారీ చేశారు అంటే పరిస్థితి ఎంత అద్వాన్న స్థితికి దిగజారిపోయిందో ఇదంతా అక్రిడేషన్ కమిటీ సభ్యుల కనుసైగల్లోనే జరిగింది. కాబట్టి అక్రిడేషన్ కమిటీలను రద్దుచేసి కేవలం డిపిఆర్ఓ ల ఆధ్వర్యంలోనే అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తే అర్హులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.అక్రిడేషన్ కలిగిన రిపోర్టర్లకు టోల్ గేట్ల వద్ద పాసులు మంజూరు చేయాలని వార్తల కోసం రాష్ట్రవ్యాప్తంగా సంచరించే జర్నలిస్టులు చాలామంది ఉన్నారు వాళ్లకు ఈ ఇలాంటి వెలుసుబాటు కలిగించాలని కోరారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ జర్నలిస్టుల సంక్షేమం కోసం 100 కోట్లు విడుదల చేశారని చెప్పుకున్నారు.కానీ కేవలం 42 కోట్లు జారీ చేసి మిగిలిన నిధులు ఇవ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేశారని పేర్కొన్నారు. అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ పత్రికలలో విధులు నిర్వహించే ప్రతి జర్నలిస్టు అనారోగ్యాలకు గురై ఆస్పత్రులలో లక్షలు ఖర్చు చేస్తున్న జర్నలిస్టులకు ప్రెస్ అకాడమీ తరఫున ఆసుపత్రి బిల్లులలో సగం డబ్బులు ప్రెస్ అకాడమీ భరించాలని కోరారు.జర్నలిస్టులు మరణిస్తే వాళ్ళ కుటుంబానికి ప్రెస్ అకాడమీ తరఫున 5 లక్షల రూపాయలు అందించాలని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం కోరుతుంది. జర్నలిస్టుల పిల్లలకు డిగ్రీ వరకు ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలలో ఉచిత విద్య అందించే విధంగా జీవో ఇచ్చే విధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ,అధికార ప్రతినిది బాపట్ల కృష్ణమోహన్,వైస్ ప్రెసిడెంట్ ఆకుల కిరణ్ గౌడ్,జాయింట్ సెక్రెటరీ సంతోష్ రాజ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం..

ప్రభుత్వమే జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి..

టిడబ్ల్యూజేఎఫ్ రాజేంద్రనగర్ నియోజకవర్గం..

ప్రధాన కార్యదర్శి ఇలిటం బుచ్చన్న..

ఉపాధ్యక్షులు పి. నర్సింహ యాదవ్..





**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్) ప్రతినిధి,జులై 15,** ప్రేరేపిత ఉన్మాదులు మీడియా సంస్థల పైన సంస్థ ప్రతినిధులపైన దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఇలిటం బుచ్చన్న అన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై,క్యూ న్యూస్ కార్యాలయం పైన ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అనుచరులు దాడులు చేసిన నేపథ్యంలో ప్రధాన కార్యదర్శి ఇలిటం బుచ్చన్న, ఉపాధ్యక్షులు పి. నర్సింహ యాదవ్ తో కలిసి బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అవమానపరిచే విధంగా మాట్లాడారని దాడులు చేశారని చెప్పారు.మల్లన్న పై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా భౌతిక దాడులు చేయడం సరైనది కాదన్నారు. జాగృతి నాయకులు తీన్మార్ మల్లన్నను సిబ్బందిని గాయపరచడంతో పాటు కార్యాలయ ఫర్నిచర్ తుక్కుతుక్కు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇటీవల మహా న్యూస్ కార్యాలయం పై బిఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసి బీభత్సం సృష్టించాయన్నారు. ఇలాంటి దాడులు తెలంగాణలో సాధారణ అంశంగా మారిందని తెలిపారు . దాడుల అనంతరం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలని, శాసనమండలి చైర్మన్ తో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. దాడులు చేయకముందే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెళ్తే బాగుండేదన్నారు.అలా కాకుండా తన అనుచరులను ఉసిగొల్పి దాడులు చేయించడం సరైనది కాదన్నారు.ఆధే విధంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ వార్త దినపత్రిక ఖాజా పాషా వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని వారు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిజాన్ని నిర్భయంగా రాసే జర్నలిస్టులపై కొంతమంది కావాలనే దాడులు చేస్తున్నారని వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏలాంటి వేతనాలు లేకుండా సమాజం హితం కొరకు పనిచేస్తున్న జర్నలిస్టులపైనే దాడులు చేయడం అవివేకమని, భవిష్యత్తులో జర్నలిస్టులపై ఎలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.సమాజంలో అనేక అవినీతికి అక్రమాలు వెలికితీయడం ప్రజాస్వామ్య విలువలు కాపాడడం మీడియా బాధ్యత అన్నారు.ప్రజాస్వామ్య మనుగడకు మీడియా నాలుగో స్తంభమని గుర్తు చేశారు.ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో మీడియా సంస్థల పైన ప్రతినిధుల పైన రాజకీయ పార్టీలు దాడులు చేయడం సర్వసాధారణం అయిపోయిందన్నారు. ఇలాంటి దాడులను ప్రభుత్వం అడ్డుకోవాలన్నారు. సాక్షాత్తు తెలంగాణ ముఖ్యమంత్రి మీడియా ప్రతినిధులను వివిధ సందర్భాల్లో బూతు పదాలను ఉపయోగించి మాట్లాడుతున్నారని తెలిపారు.తెలంగాణ యాస,భాష అంటూ మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా మీడియా ప్రతినిధులు మాట్లాడడం సరి కాదన్నారు.తీన్మార్ మల్లన్న సైతం వార్తలు చదివేటప్పుడు భాష, మహిళల పట్ల తన వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. మహిళల రాజకీయ అంశాల పైన మాట్లాడేటప్పుడు మీడియా ప్రతినిధులు కూడా కొన్ని విలువలు పాటించాలని సూచించారు. ఇప్పటికైనా మీడియా పైన భౌతిక దాడులకు దిగడం కార్యాలయాలను ధ్వంసం చేయడం మానుకోవాలన్నారు. చిన్న కారణాలు చూపించి మీడియా పైనా,మీడియా ప్రతినిధుల పైనా భౌతిక దాడులు జరుగుతున్నందున రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై హత్యాయత్నం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.మీడియా పైన భౌతిక దాడులు దౌర్జన్యాలకు దిగితే భవిష్యత్తులో యూనియన్ల కతీతంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు.

# డా పి భాస్కర యోగి నిర్వహించిన గురు పౌర్ణమి సత్యంగం లో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..





**ప్రజావినికిడి,(పరిగి):**ప్రముఖ రచయిత డా.పి భాస్కర యోగి బుధవారం రోజు పరిగి లో నిర్వహించిన గురు పౌర్ణమి సత్యంగం కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొని,వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి,విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు బండారి రమేష్, హన్మంత్,బోయ శంకర్,శరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,భాస్కర యోగి దేశం కోసం ధర్మం కోసం సమాజ అభివృద్ధి కోసం తన ఉపన్యాసాల ద్వారా యువతను ప్రేరేపిస్తున్నారని అన్నారు.ఇంత గొప్ప సత్యంగం పరిగి లో నిర్వహించుకోవడం పరిగి వాసులందరు కూడా అదృష్టంగా భావించాలని అన్నారు. వారు జన్మించింది నాగర్ కర్నూల్ జిల్లా మారుమూల గ్రామం లో అయినా మన ప్రాంతానికి వచ్చి ఆధ్యాత్మికతను సమాజానికి అందిస్తూ, సమాజాన్ని చైతన్యపరుస్తున్నారని అన్నారు.ఇందులో భాగంగా శ్రీవర్ధన్ రెడ్డి ని వారు ఘనంగా సన్మానించారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ 42% ఆర్డినెన్సు లో మార్పులు చేర్పులు చేయాలి..

బిజెపి నాయకురాలు ఎం రాజేశ్వరి..



**ప్రజావినికిడి,(మెట్టుగూడా):** దేశంలో మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగంలో ఎక్కడా లేదు కానీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మైనారిటీ ముస్లిం రిజర్వేషన్లు అమలు చేయడం వల్ల పేద మధ్యతరగతి కులాలు అయిన హిందు బీసీ కులాలు తీవ్రంగా నష్టపోతున్నాయి.ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ 42% ఆర్డినెన్సు లో మార్పులు చేర్పులు చేయాలి.తెలంగాణ రాష్ట్రంలో బీసీ 42% రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి అంటే రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల నుంచి మైనారిటీ ముస్లిం రిజర్వేషన్లు తీసివేయాలి అని మరియు బీసీ 42% రిజర్వేషన్లు ఏ బి సి డి వర్గీకరణ చేసి వెనుకబడిన బీసీ కులాలకు సామాజిక న్యాయం చేయాలని విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర మహిళా నాయకురాలు మల్లెశ్వరపు రాజేశ్వరి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

# నాగోల్ డివిజన్ పలు కాలనీ వాసులతో ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి సమావేశం..





**ప్రజావినికిడి,(నాగోల్):** బుధవారం రోజు ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నాగోల్ డివిజన్ పరిధిలోని సౌత్ అండ్ పార్క్ కాలనీ కమ్యూనిటి హాల్ నందు చుట్టుప్రక్కల కాలనీ(సౌత్ అండ్ పార్క్ కాలనీ,స్వాతి గార్డెన్స్,డీ.పీ.కాలనీ,హరిపూరి కాలనీ,శైలజపూరి) కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ,బాక్స్ టైపు రెయిన్ వాటర్ నాలా పాత నాల నుంచి రైన్ వాటర్ పోవాలా లేదా కొత్త నాలా వేయాలా అనే దాని గురించి చర్చించారు.మీద నుంచి వచ్చే డ్రైన్స్ వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాము అని అన్నారు.కావున మాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యాన్మయ మార్గాలు చూడాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి అట్టి బాక్స్ డ్రైన్స్ నిర్మాణ పనుల్లో అధికారులతో చర్చించి తగు ఎత్తుపల్లాలు చూసుకొని పనులు చేయిస్తామని,దానిలో భాగంగా అట్టి సమావేశం నుంచి స్థానిక జీ.హెచ్.ఎం.సీ.అధికారి రమేష్ కు ఫోన్ చేసి అట్టి కాలనీ నందు కాలనీవాసులచే పర్యటించి సాధ్యాసాధ్యలు పరిశీలించి సరియగు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.దానికి అధికారులు మాట్లాడుతూ, తప్పకుండా అట్టి కాలనీ నందు పర్యటించి తగు నివేదిక అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి,కత్తుల రాంబాబు,భాస్కర్ యాదవ్,కాలనీ ప్రధాన కార్యదర్శి రవికుమార్,అధ్యక్షులు రమేష్,అజయ్,కిషోర్,మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు,ఎల్ ఓ సి ల పంపిణి..

34 మంది లబ్ది దారులకు అందచేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** సీఎంఆర్ఎఫ్ చెక్కులను షాద్ నగర్ లోని ఎమ్మెల్సి కార్యాలయం లో లబ్ధిదారులకు అందచేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఫరూక్ నగర్ మండలానికి చెందిన చిత్తాపూర్ సుగుణ,చెన్నయ్య,ఉమంత్యాల సునీత,గడ్డం హరీష్, అలవాల పవన్ కుమార్,వన్నాడ నవ్య రాణి,తీగలపల్లి పవన్ కుమార్,గుడవారతి శ్యాంసుందర్,అనిమి పద్మమ్మ,కేశంపేట మండలానికి చెందిన కాసారపు రంగయ్య, శ్రీనయ్య ,భూపాల్ రెడ్డి,అంజమ్మ,చాపల జంగయ్య,రేణుక,కొత్తూరు మండలానికి చెందిన సభావాత్ కిషన్,ప్రవీణ్ కుమార్,రజిత తల్లోజు,నరసింహారెడ్డి,సురేందర్ రెడ్డి,మైలారం సింధు,నందిగామ మండలానికి చెందిన కట్న జ్ఞానేశ్వర్,మామిలపల్లి పెంటయ్య,చౌదర్ గూడ మండలానికి చెందిన పిట్ట అనిత,లింగమ్మ,జనార్దన్ రెడ్డి,కడ్తాల మండలానికి చెందిన బట్టు యశోద,కుల్కచర్ల మండలానికి చెందిన మల్లమ్మ,చిన్న చింతకుంట మండల్ చెందిన పుష్పలత,దామరగిద్ద మండలానికి చెందిన బోయిని రాములు, మరికల్ మండలానికి చెందిన రామచంద్రయ్య లకు సీఎంఆర్ఎప్ చెక్కులు మరియు పెంట్లవెల్లి మండలానికి చెందిన కర్ణకోట శ్రీనివాసులు,చిన్నంబావి గ్రామానికి చెందిన కుంభకారి నరేష్ లకు ఎల్ వో సి లను మొత్తం 34 మంది లబ్ది దారులకు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు జడ్పిటిసి రామకృష్ణ, బాబురావు,శేఖర్ పంతులు,కాట్న రవీందర్,ప్రమోద్ పంతులు,యారం శేఖర్ రెడ్డి,నాగిళ్ళ వెంకటేష్,యాదగిరి రావు,బాలరాజు గౌడ్, శ్రీశైలం యాదవ్,గోపాల్ గౌడ్,పిట్టా ప్రేమ్ కుమార్,అశోక్ రెడ్డి,శివరాజ్ గౌడ్, మధుసూదన్ రావు,అజయ్ నాయక్,సోలిపూర్ ఆంజనేయులు, రమేష్ యాదవ్,మున్నూరు నరేందర్,అనమోని నరసింహులు,ఆనంద్ యాదవ్,రెడ్యా నాయక్,నరేందర్ రెడ్డి,మహేష్,రాజు ,నర్సింలు,ధర్మ,జంగిలి కుమార్,ఘనపూర్ నర్సింలు,జంగయ్య,దినేష్ సాగర్,గుట్ట రాజు, అన్మరి రాజు,సుధీర్,మధు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభంజన్ మృతికి కెసిఆర్ సంతాపం



హైదరాబాద్,**జులై 16 ప్రజావినికిడి,**తెలంగాణ ఉద్యమకారుడు, బహుజన మేధావి, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మరణం పట్ల.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టు మేధావిగా, యాక్టివిస్ట్‌గా ప్రభంజన్ యాదవ్ చేసిన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. ఢిల్లీలో తాను చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రభంజన్ యాదవ్ ఉద్యమ నిబద్ధత గొప్పదని కేసీఆర్ అన్నారు. మహాత్మా ఫూలే, అంబేద్కర్ సామాజిక తాత్విక ఆలోచనా దృక్పథంతో, బీసీ కులాల హక్కులు, పురోగతి కోసం నిత్యం తపించే ప్రభంజన్ యాదవ్ మరణంతో తెలంగాణ ఒక గొప్ప తాత్వికున్ని, సామాజిక ఉద్యమకారున్ని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. శోక తప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభంజన్ మృతికి కెటిఆర్, హరీష్ రావు, కవిత తదితరులు కూడా సంతాపం తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల గోల్‌మాల్

## నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్,**జులై 16 ప్రజావినికిడి,** తెలంగాణ సీఎంఆర్ఎఫ్ చెక్కుల గోల్‌మాల్ వ్యవహారంలో జూబ్లీహిల్స్ పోలీసులు తాజాగా నలుగురిని అరెస్టు చేశారు. జోగుల నరేష్, వెంకటేశ్, వంశీ, ఓంకార్‌లను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. ప్రభుత్వం మారిన తర్వాత ఎవరూ సంప్రదించని 19 చెక్కుల సొమ్మును వీరు కాజేశారు. ఫోర్జరీ పత్రాలతో వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నారు. నిందితుల్లో ఒకరైన జోగుల నరేశ్ మాజీ మంత్రి పేషీలో పనిచేసినట్లు తెలుస్తోంది. లబ్దిదారులకు చెందాల్సిన వీటిని వీరు తమ ఖాతాల్లోకి మళ్లించారు.

------

# బనకచర్లపై చర్చ జరగలేదని అంటారా ?

## సింఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ రావు మండిపాటు



హైదరాబాద్,**జులై 16 ప్రజావినికిడి,** తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో మొదటి అంశమే బనకచర్ల అని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ.. బనకచర్ల ప్రస్తావనే రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని.. ఆయన మాటలు, చేతలకు పొంతన ఉండదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టు, ఇతర అంశాల పరిష్కారానికే కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారని హరీష్ చెప్పారు. రాష్ట్రంలో భాజపా, తెదేపా రిమోట్ పాలన కొనసాగుతోంది. కమిటీ నిర్ణయాన్ని అంగీకరిస్తామని సీఎం రేవంత్ చెప్పడం సబబు కాదన్నారు. బనకచర్లపై కేంద్రం భేటీయే తప్పు.. సీఎం పాల్గొనడం మరో తప్పు. 4 కేంద్ర సంస్థలు తిరస్కరించిన ప్రతిపాదనపై సమావేశం ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తూ సీఎం మరణశాసనం రాశారు. బేషరతుగా ఆయన క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# రాష్ట్రపతి భవన్‌లో కన్నప్ప ప్రదర్శన

న్యూఢిల్లీ,**జులై 16 ప్రజావినికిడి,** మంచు విష్ణు హీరోగా తెరకెక్కిన భక్తి చిత్రం 'కన్నప్ప'. దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఈ సినిమాని ప్రత్యేకంగా ప్రదర్శించారు. సినిమా చూసిన సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అధికారులు.. విష్ణు నటనను కొనియాడారు. ఈ స్పెషల్ షోపై చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. భక్తి కథ, సాంస్కృతిక ప్రాముఖ్యానికి దక్కిన ఈ గుర్తింపు గర్వకారణమని పేర్కొంది. శివ భక్తుడు కన్నప్ప జీవితాధారంగా రూపొందిన ఈ సినిమా జూన్ 27న బాక్సాఫీసు ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. విష్ణు నటన, ఎమోషన్స్, క్లైమాక్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రుద్రగా ప్రభాస్, శివపార్వతులుగా అక్షయ్‌కుమార్- కాజల్, కిరాతుడిగా మోహన్‌లాల్ అలరించారు. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకుడు.





# మాదిగల అభివృద్ధికై కట్టుబడతా

## : మాదిగ హక్కుల దండోరా సన్మాన సభలో మంత్రి అడ్లూరి..



రాష్ట్ర సమన్వయకర్త అందెల భవాని రెడ్డి కి మెమెంటో ను అందజేస్తున్న నాయకు లు



మెమెంటో తో అందెల భవాని రెడ్డి

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**

రాష్ట్రంలో మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాదిగల హక్కుల సాధన కోసం జాతికి ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తానని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ అదేవిధంగా దివ్యాంగుల శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.బుధవారం రోజు మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ అధ్యక్షతన
అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో
హబ్సిగూడ సుప్రభాత్ హొటల్లో జరిగిన ఆత్మీయ సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ,తనకు పదవి



రావడానికి మాదిగ జాతే కారణమని నన్ను మంత్రి చేసుకున్న మాదిగ జాతికి రుణం తీర్చుకోవడానికి కంకణబద్ధులై పనిచేస్తానని ఆయన అన్నారు.ఎస్సీ వర్గీకరణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మాదిగలకు జనాభా ప్రకారం రావలసిన వాటాకు కృషి చేస్తానని ఆయన అన్నారు.మాదిగల న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఆయన సభలో పేర్కొన్నారు.మాజీ మంత్రి ఆగం చంద్రశేఖర్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య రాష్ట్ర గౌరవ సలహాదారు దొంతుల శ్రీనివాస్‌మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు రోజా రాణి రాష్ట్ర సమన్వయకర్త అందెల భవాని రెడ్డి ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం అధ్యక్షులు తప్పెట్ల ప్రవీణ్ కుమార్,
నాయకులు ఎలుకటి జనార్ధన్,కవ్వంపల్లి రవి,కూడలి ప్రవీణ్, ఎలుక పెల్లి రాజేందర్ మహిళా నాయకురాళు ఆదరి సరిత,తదితరులు పాల్గొన్నారు.

# దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

## పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్,**జులై 16 ప్రజావినికిడి,**ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
బుధవారం ప్రభుత్వం విఫ్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ జాతీయ రహదారిపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గట్కారీతో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని కోమటిరెడ్డి వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. నగరంలో పివి ఎక్స్‌ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్నదని స్పష్టం చేశారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు-లోకి తీసుకొస్తామని మంత్రి తెలియజేశారు. నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆపేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతల రోడ్డుపై అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని కారణాల వల్ల కారిడార్ పనులు పూర్తి కాలేదని, ఈ విషయంలో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదన్నారు. తొలుత నిర్మాణ పనులు చేపట్టిన గాయత్రీ సంస్థ తప్పుకోవడంతో పనులను మరో సంస్థకు అప్పగించామన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి దసరా నాటికి అందుబాటు-లోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.

# కాళేశ్వరంలో అవినీతి జలగలు

## ఎసిబి దాడులతో పట్టుబడుతున్న అధికారులు -అవినీతిపై దృష్టి సారించిన ఇడి



హైదరాబాద్,**జులై 16 ప్రజావినికిడి,**
కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో క్రమ క్రమంగా అవినీతి అధికారుల దోపిడీ వెలుగులోకి వస్తోంది. ఎసిబి దాడులతో ఒక్కొక్కరి బాగోతం బయటపడుతోంది. అక్రమంగా వందల కోట్లు దిగమింగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ-దశల లిఫ్ట్ ఇరిగేషన్ పథకంగా ప్రచారం పొందింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అనేక అక్రమాలు, నాణ్యతా లోపాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. మెడిగడ్డ బ్యారేజీ వద్ద పియర్లు కుంగిపోవడం, నిర్మాణంలో లోపాలు, డిజైన్ లోపాలను నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఈ ప్రాజెక్టులో పనిచేసిన అధికారులపై అవినీతి ఆరోపణలు తీవ్రమయ్యాయి. ఈ విషయంపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ విచారణ జరుపుతోంది. ఈడీ ఈ కేసులో నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయనపై అవినీతి ఆరోపణలు రావడంతో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంతో సహా 10 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించగా, దాదాపు 200 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు గుర్తించారు. ఇందులో విల్లాలు, ఫ్లాట్‌లు, ఓపెన్ ఎ÷-లాట్‌లు, వాణిజ్య భవనాలు, బ్యాంక్ డిపాజిట్లు, బంగారం వంటివి ఉన్నాయి. ఈ క్రమంలో ఈ ప్రాజెక్టులో పనిచేసిన మరికొంత మంది ఇంజనీర్లపై కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసింది. ప్రభుత్వ ధనాన్ని సొంత కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించడం, విదేశాల్లో ఖరీదైన డెస్టినేషన్ వెడ్డింగ్‌లు నిర్వహించడం వంటి అక్రమాలపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా, మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు, ఎక్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్, మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ సహా పలువురిపై ఆరోపణలు ఉన్నాయి.ఈడీ దృష్టి ఇప్పుడు మురళీధర్ రావు కొడుకు అభిషేక్ రావు నడుపుతున్న కంపెనీలపై కూడా ఫోకస్ చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధిత లావాదేవీల ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును అభిషేక్ రావు కంపెనీల్లో పెట్టు-బడులుగా మళ్లించినట్లు- ఆరోపణలు ఉన్నాయి. ఈ పెట్టు-బడులపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ కేసులో ఏసీబీ గుర్తించిన ఆస్తులు, లావాదేవీల వివరాలను ఈడీ అధికారులు కోరనున్నారు. క్స్క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు ప్యాకేజీలలో పనిచేశారు. ఆయన ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. 13 ప్రాంతాల్లో నిర్వహించిన సోదాల్లో 4500 చదరపు అడుగుల ఫ్లాట్, విల్లా, 19 రెసిడెన్షియల్ ఎ÷-లాట్‌లు, 16 ఎకరాల వ్యవసాయ భూమి, హోటల్ పెట్టు-బడులు వంటి ఆస్తులు గుర్తించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, శ్రీధర్ తన కొడుకు పెళ్లి కోసం థాయ్‌లాండ్‌లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి డెస్టినేషన్ వెడ్డింగ్ నిర్వహించారు. ఈ ఖర్చులపై ఈడీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ లావాదేవీల వెనుక ఉన్న ఆర్థిక వనరులను గుర్తించేందుకు విచారణ చేపడుతోంది. మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ కూడా ఈ కేసులో ఆరోపణలను ఎదుర్కొంటు-న్నారు. ఏసీబీ ఏప్రిల్‌లో ఆయనను అరెస్టు చేసింది. 13 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించగా, విలాసవంతమైన విల్లాలు, భూములు, బంగారు ఆభరణాలు, బ్యాంక్ డిపాజిట్లు- వంటి ఆస్తులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అక్రమ లావాదేవీల ద్వారా ఆస్తులు కూడబెట్టినట్లు- ఆరోపణలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో మొదటిసారిగా ఈడీ నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ ప్రాజెక్టు నిధులను అక్రమంగా సొంత కంపెనీల్లో, విదేశీ ఖర్చుల్లో పెట్టు-బడులుగా మళ్లించినట్లు- ఆరోపణలు ఉన్నాయి. ఈడీ, ఏసీబీ నుంచి మురళీధర్ రావు, నూనె శ్రీధర్, హరిరామ్ నాయక్‌లకు సంబంధించిన అవినీతి కేసు వివరాలను కోరనుంది. ఈ విచారణ ద్వారా, ప్రాజెక్టు నిధుల దుర్వినియోగం, బినామీ లావాదేవీలు, అక్రమ ఆస్తుల సముపార్జన వంటి అంశాలను లోతుగా పరిశీలించనుంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అమరావతి కోసం మరో 40వేల ఎకరాలు

## రైతుల్లో తీవ్ర ఆందోళన...భయం -ఉన్నది ఊడ్చేలా ఉన్నారన్న ఆందోళన



అమరావతి,**జులై 16 ప్రజావినికిడి,**
అమరావతి రాజధానిలో మరికొంత భూసేకరణ అవసరమని భావించి, ఇటీవల కేబినేట్‌లో తీర్మానించారు. మరో 40వేల ఎకరాలు సేకరించేందుకు అంగీకరించారు. దీంతో ఇప్పుడు రాజధాని గ్రామాల్లో అలజడి చెలరేగుతోంది. ఇప్పటికే భూములు ఇచ్చినరైతులకు ఎలాంటి ఆర్థిక ప్రతిఫలం దక్కలేదు. మళ్లీ భూములనగానే రైతుల్లో గుబులు మొదలయ్యింది. 40వేల ఎకరాలు అంటేమామూలు విషయం కాదు. అయితే రైతుల్లో ఉన్న వ్యతిరేకతను చల్లబరిచే పక్రియను వేగవంతం చేశారు. భూమి లేని పేదలకు ఇస్తున్న పెన్షన్ల సంఖ్యను పెంచారు. రైతులకు ఇవ్వాల్సిన కౌలును ఒకటీ- రెండు రోజుల్లో చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నామని గ్రామాల్లో ప్రచారం చేశారు. అలాగే మెడికల్ క్యాంపులు, ఇతరత్రా కార్యక్రమాలూ చేపట్టారు. భూ సమీకరణ పక్రియ చేపడుతున్నారా లేదా అనే అంశంపై సామాజిక మాధ్యమాల్లో వేర్వేరు రూపాల్లో ప్రచారం చేస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి కంపెనీల ఏర్పాటు- కోసం రెండోదశ భూసమీకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడే సమీకరించాలా? లేదా కొంత కాలం వేచి ఉండాలా అనే ఆలోచనలో పడ్డట్లు- తెలిసింది. 20, 496 ఎకరాలు సమీకరణ కింద తీసుకోవాలని ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఏ అథారిటీ- సమావేశంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. దానిపై క్యాబినెట్లోనూ చర్చ జరిగింది. ఆమోదించిన సమయంలో ఎప్పుడు నోటిఫికేషన్ ఇవ్వాలనే అంశం నిర్ణయించలేదు. దీంతో పూలింగ్ పక్రియను ప్రారంభించలేదు. ఇప్పటికే . పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అందరి కంటే ముందుగా అమరావతి మండల పరిధిలోని గ్రామాల్లో సమీకరణ పక్రియపై రైతులతో సమావేశాలు నిర్వహించారు. అప్పట్లో రైతుల్లో పెద్దగా అవగాహన లేకపోవడంతో ఎమ్మెల్యే చెప్పారనే పేరుతో తలూపారు. ఈలోపు వారందరూ గత పూలింగ్ ఏరియాలో ఉన్న పరిస్థితులపై అధ్యయనం చేశారు. అనంతరం పూలింగ్‌కు భూములు ఇవ్వకూడదనే నిర్ణయానికి వచ్చారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి చేరడంతోపాటు- గతంలో సమీకరణకు ఇచ్చిన ప్రాంతంలో ప్లాట్లనే అభివృద్ధి చేయలేదనే అంశంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అథారిటీ- ఆమోదం పొందినప్పటికీ ప్రభుత్వం ముందడుగు వేయడం లేదు. అమితు ప్రభుత్వానికి వీలైనప్పుడు ప్రక్రియ చేపడుతుందని అధికారులు తెలిపారు. నిర్దిష్ట కాలపరిమితి ఏమీ నిర్ధారించనందున ప్రభుత్వానికి వీలైన సమయంలో నిర్ణయం అమలు చేస్తుందని వివరించారు. సమీకరణ నిలిపేశారనే వార్తలు వస్తున్నాయని ప్రశ్నించగా పూలింగు నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిలిపేయడం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని చెప్పారు.

# నిమిష కేసులో కొత్త మలుపు

## బ్లడ్‌మనీకి అంగీకించేది లేదన్న మృతుడి సోదరుడు
## న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని వెల్లడి
## ఆమెకు శిక్ష పడాల్సిందేనని డిమాండ్



న్యూఢిల్లీ,**జులై 16 ప్రజావినికిడి,**
యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. బాధిత కుటుంబాన్ని బ్లడ్ మనీకి ఒప్పించేందుకు సమయం చిక్కిందని అంతా భావించారు. కానీ, అంతలోనే మృతుడి సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహదీ బాంబు పేల్చాడు. నేరానికి క్షమాపణ అంటూ ఉండదని.. చేసిన తప్పుకు నిమిషకు శిక్ష పడాల్సిందేనని ఫేస్ బుక్ వేదికగా పోస్ట్ చేశారు. తాము ఎలాంటి బ్లడ్ మనీని అంగీకరించమన్నారు. బుధవారం శిక్ష అమలు తాత్కాలికంగా నిలిపేసిన అనంతరం మృతుడి సోదరుడు ఫేస్ బుక్‌లో ఇలా పోస్ట్ చేశాడు. ఈ వాయిదాను మేం ఊహించలేదు. మా కుటుంబం రాజీ కుదిర్చేందుకు చేసిన ప్రతిపాదనలు అన్నింటినీ తిరస్కరించింది. ఈ ప్రయత్నాలు మాకు కొత్తేమీ కావు. ఎన్ని విధాలా ఒత్తిడి చేసినా మేం మా అభిప్రాయాన్ని మార్చుకోం. బ్లడ్ మనీకి అంగీకరించే ప్రసక్తే లేదు. నా సోదరుడిని హత్య చేసిన ఆమెకు ఉరిశిక్ష పడితీరాల్సిందే. క్షమాపణ అనే మాటే లేదు. మాకు కావాల్సింది డబ్బు కాదు. న్యాయం అని పోస్ట్ చేశారు. యెమెన్ చట్టం ప్రకారం, మరణించిన వ్యక్తి కుటు-ంబం నిందితులను క్షమించి పరిహారానికి అంగీకరిస్తే శిక్షను రద్దు చేయవచ్చు. అందుకే ఈ విషయమై చాలా కాలం నుంచి భారత ప్రభుత్వం యెమెన్ స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతర చర్చలు జరుపుతోంది. మరో పక్క మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ మృతుడి కుటు-ంబంతో క్షమాధనానికి ఒప్పుకునేందుకు తీవ్ర చర్చలు జరిపారు. నిమిష కుటు-ంబం బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8.6కో) క్షమాధనం ఇచ్చేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఇక నిమిషకు బతికే అవకాశాలు లేవని ఆందోళన వ్యక్తం అవుతోంది.

# ఖేలో ఇండియా నిధులివ్వండి

## కేంద్రమంత్రికి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి



న్యూఢిల్లీ,**జులై 16 ప్రజావినికిడి,**ఖేలో ఇండియా నిధులివ్వాలంటూ .... కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు ఎపి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన రెండో రోజు కొనసాగింది. బుధవారం కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయను రామ్మోహన్ నాయుడుతో కలసి చంద్రబాబు కలిశారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు-కు సహకరించాలని కోరారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణ హబ్ ఏర్పాటు-కు అవకాశం ఉందని, కృష్ణా నదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాల ఏర్పాటు-కు అవకాశాలున్నాయని, తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలో ఖేలో ఇండియా కింద నిధులిచ్చి మౌలిక సదుపాయాలను కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.
---------

### చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లలో పుష్కలంగా నీళ్ళు

# ఆయకట్టుకు నీళ్లివ్వకుండా రాజకీయాలు

## ఎంపి వైఎస్ అవినాశ్ రెడ్డి విమర్శలు



కడప,**జులై 16 ప్రజావినికిడి,** చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లలో పుష్కలంగా నీళ్ళు ఉన్న ఆయకట్టు- చెరువులకు నీళ్లు వదలడం లేదని, దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని కడప పార్లమెంటు- సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారంపులివెందుల ఆర్డిఓ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లి, భూమయ్యగారిపల్లి చెరువులకు నీళ్లు వదలమని అధికారులను అడిగితే మోటర్లు పనిచేయలేదని ఒకసారి, ట్రాన్స్ఫార్మర్లు పని చేయలేదని మరోసారి సాకులు చెబుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'మరమ్మతులు మేము చేపిస్తామంటే చేయనివ్వరు, వాళ్లు చేయరు' అని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు పులివెందులను హార్టికల్చర్ హబ్ అని చెప్తున్నా అధికారులు మాత్రం చెరువులకు నీళ్లు వదలడం లేదన్నారు. రైతులు సాగునీరు కోసం బోర్లు వేసుకుని లక్షల రూపాయలు ఖర్చు పెట్టు-కుంటు-న్నారన్నారు. ఇప్పటి-కై-నా అధికారులు నిద్ర మేల్కొని చెరువులకు నీళ్లు నింపాలని ఆయన కోరారు. ఇరిగేషన్ కార్యాలయనికి వెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడారు. అలాగే పులివెందుల మున్సిపాలిటీ- పరిధిలో హౌసింగ్ నిర్మాణ పనులపై డిఇ వాసుదేవ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ కిషోర్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, వైసీపీ నాయకులు గంగాధర్ రెడ్డి, బలరామిరెడ్డి, సాంబశివారెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో ఘనంగా ఆణివార ఆస్థానం

## సర్వభూపాల వాహనంపై మలయప్పస్వామి వేంచేపు



తిరుమల,**జులై 16 ప్రజావినికిడి,:** తిరుమలలో ఆణివార ఆస్థానం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మలయప్పస్వామి వారు ఉభయదేవేరులతో సర్వభూపాల వాహనంపై వేంచేశారు. మరో పల్లకిలో సర్వ సైన్యాధ్యక్షుడు విష్వక్సేనులు దక్షిణ అభిముఖంగా వేంచేశారు. ఉత్సవ మూర్తులతో పాటు- మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. జీయర్లు ఊరేగింపుగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సాయంత్రం పుష్పపల్లకి వాహనంపై మలయప్పస్వామి ఊరేగనున్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు. పూర్వం ఈ ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుంచి తితిదే వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. తితిదే ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి-ఏప్రిల్ నెలలకు మార్చారు. ఇకపోతే తిరుమల శ్రీవారి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం ప్రారంభించారు. సంవత్సరంలో నాలుగుసార్లు అనగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలు కొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు-, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంచేశారు

# ఢిల్లీలో రెండోరోజు బిజీగా సిఎం చంద్రబాబు

## ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ -సాస్కి పథకం కింద అదనంగా 10వేల కోట్లు అభ్యర్థన
## అమరావతిలో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు -కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయకు వినతి



న్యూఢిలీ**జులై 16 ప్రజావినికిడి,** రెండు రోజులుగా ఢిల్లీలో ఉన్న సిఎం చంద్రబాబు కేంద్రమంత్రులను కలుస్తున్నారు. ఈ క్రమంలో ఆర్థికమంత్రినిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రాల మూలధన పెట్టుబడులకు అందించే ఆర్థిక సాయం పథకం సాస్కి కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ. 10,000 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. బుధవారం రెండో రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సహాయం కోరుతూ వినతిపత్రం అందించారు. 16వ ఆర్థిక సంఘానికి రెవెన్యూ లోటును భర్తీ చేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం ఇచ్చిన వినతిని అంగీకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. విభజన కారణంగా రాష్ట్రం ఇప్పటికీ ఆర్థిక వనరుల లోటును ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి నిర్మాణానికి మొత్తం రూ.79,280 కోట్ల నిధులు అవసరం కాగా, ప్రస్తుతం రూ.44,351 కోట్ల విలువైన పనులు ప్రారంభించామని నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వీటికి సంబంధించి ఇప్పటికే రూ.26,000 కోట్ల నిధులు సమీకరించనట్టు- వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి ఇంకా నిధుల అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించారు. అమరావతికి రెండో విడతగా ఇచ్చే నిధులను గ్రాంటు రూపంలో ఇవ్వాలని కోరారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్న కేంద్రానికి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. సిఎం వెంట రామ్మోహన్ నాయుడుతో పాటు పలువురు ఎంపిలు, మంత్రులు ఉన్నారు. ఉదయం కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణా హబ్ ఏర్పాటు- చేసేందుకు అవకాశం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కృష్ణానదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు- చేసేందుకు విస్తృత అవకాశాలున్నాయని భేటీలో సీఎం వివరించారు. క్రీడలకు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రతిపాదనల్ని మంత్రిత్వశాఖకు పంపినట్టు సీఎం కేంద్రమంత్రికి తెలిపారు. నాగార్జునా యూనివర్సిటీ, కాకినాడలలో నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ల ఏర్పాటుకు ప్రతిపాదించినట్టు- వెల్లడించారు. తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలలో ఖేలో ఇండియా కింద మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధికి రూ. 27 కోట్లు-, గుంటూరు బీఆర్ స్టేడియంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు-కు రూ.170 కోట్లు-, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి రూ.341 కోట్లు- మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. జిల్లాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు అదనంగా ఖేలో ఇండియా కేంద్రాలు మంజూరు చేయాలని అన్నారు. రాయలసీమలోని తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా శిక్షణా కేంద్రం ఏర్పాటు-ను పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. 2024-29 స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ఏపీలో స్పోర్ట్స్ ఎకో సిస్టం అభివృద్ధికి చర్యలు చేపట్టినట్టు- సీఎం వెల్లడించారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ 2025ను ఏపీలో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వడంపై కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియచేశారు. విజయవాడ, విశాఖ తదితర నగరాల్లో అత్యుత్తమ క్రీడా వేదికలపై వీటిని నిర్వహిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ నిర్వహణకు రూ.25 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.

# బ్రిటన్ కింగ్‌తో టీమ్ఇండియా ఫొటోషూట్



టీమ్ఇండియా పురుషుల, మహిళల క్రికెట్ జట్లు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్నాయి. పురుషుల జట్టు ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ ఆడుతుండగా, మహిళల టీమ్ ఆతిథ్య జట్టుతో వైట్ బాల్ సిరీస్‌లో తలపడుతోంది. అయితే ఈ గ్యాప్‌లో పురుష, మహిళల జట్లు మంగళవారం లండన్‌లోని సెయింట్ జేమ్స్ ప్యాలెస్‌లో కింగ్ చార్లెస్ %×××%ను మర్యాదపూర్వకంగా కలిశాయి.ఆయనతో కలిసి రెండు జట్లు, మేనేజ్‌మెంట్ ఫొటో దిగారు. ఈ ఫ్రేమ్‌లో ఆటగాళ్లతోపాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, రాజీవ్ శుక్లా ఉన్నారు. అనంతరం కింగ్ చార్లెస్ ప్లేయర్లతో సరదాగా కాసేపు ముచ్చటించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.కాగా పురుషుల పర్యటనలో ఇప్పటికే మూడు టెస్టులు పూర్తయ్యాయి. తొలి, మూడో మ్యాచ్‌ల్లో ఇంగ్లాండ్ నెగ్గగా, ఎడ్జ్‌బాస్టన్‌లో టీమ్ఇండియా విజయం సాధించింది. దీంతో ప్రస్తుతం ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇరు జట్ల మధ్య నాలుగో టెస్టు మ్యాచ్ జులై 23- 27 మధ్యలో జరగనుంది. ఈ టెస్టుకు మాంచెస్టర్ ఓల్డ్ టఫోర్డ్ వేదిక కానుంది. ఈ సిరీస్‌లో టీమ్ఇండియా సజీవంగా ఉండాలంటే నాలుగో టెస్టు నెగ్గాల్సిందే. అప్పుడే భారత్ సిరీస్‌పై ఆశలతో ఐదో టెస్టుకు వెళ్తుంది. ఇక హెడింగ్లీ వేదికగా జరిగిన తొలి టెస్టులో బ్యాటింగ్ అద్భుతంగా ఉన్నప్పటికీ, బౌలింగ్‌లో విఫలమై మ్యాచ్ ఓడింది. తాజాగా లార్డ్స్ టెస్టులో సూపర్‌గా ఆడింది. ఆల్‌రౌండ్ ప్రదర్శన చేసినప్పటికీ ఓటమి ఎదురైంది. 193 పరుగుల ఛేదనలో జడేజా (61) పోరాడినప్పటికీ ఓటమి తప్పలేదు!మహిళల క్రికెట్ జట్టు అదరగొట్టింది. ఈ పర్యటనలో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ దక్కించుకుంది. ఈ సిరీస్‌ను భారత్ మహిళల 3-2తో విజయం సాధించారు. కాగా, టీమ్ఇండియా ఉమెన్స్ జట్టు ఇంగ్లాండ్ గడ్డపై టీ20 సిరీస్ నెగ్గడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ ఆడాల్సి ఉంది. బుధవారం ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఇందులో మూడు వన్డేలు ఆడాల్సి ఉంది. టీ20 సిరీస్ నెగ్గిన జోష్‌లో వన్డే సిరీస్‌నూ పట్టేయాలని టీమ్ఇండియా అభిమానులు ఆశిస్తున్నారు.

# టాపార్డర్ వైఫల్యంతోనే టీమిండియా ఓటమి

## మాజీ కెప్టెన్ సౌరవ్ గూంగూలీ



టాపార్డర్ వైఫల్యంతోనే ఇంగ్లండ్‌తో మూడో టెస్ట్‌లో టీమిండియా ఓటమిపాలైందని మాజీ కెప్టెన్ సౌరవ్ గూంగూలీ అన్నాడు. రవీంద్ర జడేజా అద్భుత ప్రదర్శన కనబర్చినప్పుడు టాపార్డర్‌కు ఏమైందని ప్రశ్నించాడు. ఒక్క బ్యాటర్ మెరుగ్గా రాణించినా ఫలితం మరోలా ఉండేదని చెప్పాడు. భారత బ్యాటర్ల వైఫల్యం తీవ్ర నిరాశకు గురి చేసిందని అసహనం వ్యక్తం చేశాడు.ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. టెయిలెండర్స్ సాయంతో ఆఖరి వరకు రవీంద్ర జడేజా చేసిన పోరాటం వృథా అయ్యింది. ఓ దశలో భారత్ గెలిచేలా కనిపించింది. కానీ హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్ చివరి వికెట్‌గా వెనుదిరగడంతో భారత ఓటమి లాంఛనమైంది. షోయబ్ బషీర్ వేసిన బంతి సిరాజ్ బాగానే డిఫెన్స్ చేసినా.. అయితే జడేజా పోరాటం బాగానే ఉన్నా.. టాపార్డర్, మిడిలార్డర్ బ్యాటర్లకు ఏమైందని సౌరవ్ గంగూలీ ప్రశ్నించాడు.'భారత ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసింది. ఈ సిరీస్‌లో భారత్ బ్యాటింగ్ చేసిన తీరు చూస్తే.. ఈ 193 పరుగుల లక్ష్యాన్ని సునాయసంగా ఛేధించాల్సింది. జడేజా ఒంటరి పోరాటం చూసి భారత బ్యాటర్లు కచ్చితంగా నిరాశకు గురై ఉంటారు. ఎందుకంటే ఈ సిరీస్‌లో 2-1తో ఇంగ్లండ్‌పై ఆధిక్యం సాధించేందుకు ఇదో సువర్ణవకాశం. ముఖ్యంగా తమ సామర్థ్యానికి తగ్గట్లు ఆడలేదనే విషయాన్ని గ్రహించి భారత ఆటగాళ్లు మరింత బాధపడి ఉండొచ్చని నేను అనుకుంటున్నాను. టాపార్డర్ బ్యాటర్లలో ఒక్కరు రాణించినా ఈ మ్యాచ్‌లో భారత్ గెలిచేది.జడేజా అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. అతను ఇలా బ్యాటింగ్ చేస్తున్నంత కాలం తన కెరీర్‌ను కొనసాగిస్తాడు. అతను చాలా కాలంగా జట్టులో ఉన్నాడు. దాదాపు 80 టెస్ట్‌లు, 200కి పైగా వన్డేలు ఆడాడు.




# బరిలో అర్జున్ ప్రజ్ఞానంద

## ఫ్రీస్టయిల్ చెస్ గ్రాండ్‌స్లామ్ నేటినుంచి

లాస్ వెగాస్ (యూఎసఏ): తెలుగు గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఇరిగేసి, తమిళ స్టార్ ప్రజ్ఞానంద, విదిత్ గుజరాతి.. బుధవారం నుంచి జరిగే లాస్ వెగాస్ ఫ్రీస్టయిల్ చెస్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో పోటీపడుతున్నారు. ఈ మెగా టోర్నీలో ప్రపంచ చాంపియన్ గుకేశ్ ఆడడం లేదు. టోర్నీలో మొత్తం 16 మంది క్రీడాకారులు రెండు గ్రూపులుగా విడిపోయి తలపడనున్నారు. వైట్ గ్రూప్‌లో కార్ల్‌సన్, ప్రజ్ఞానంద ఉండగా, బ్లాక్ గ్రూప్ నుంచి అర్జున్, విదిత్ బరిలో ఉన్నారు. ప్రతి గ్రూప్‌లో తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన ఆటగాళ్లు క్వార్టర్స్‌కు చేరతారు. ఈనెల 21న ఫైనల్ జరగనుంది. టోర్నీ విజేతకు రూ. 1.71 కోట్లు ప్రైజ్‌మనీగా దక్కనుంది.



# సింధు తొలి రౌండ్లోనే..

## జపాన్ ఓపెన్‌లో భారత స్టార్ పరాజయం

## సాత్విక్ జోడీ, లక్ష్య, అనుపమ ముందంజ

టోక్యో: భారత స్టార్ పీవీ సింధు జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ ఆరంభ రౌండ్లోనే పరాజయం పాలైంది. కొరియా షట్లర్ సిమ్ యు జిన్‌తో బుధవారం జరిగిన పోరులో మాజీ ప్రపంచ చాంపియన్ సింధు 15-21, 14-21తో చిత్తయింది. ఇలా.. తొలి రౌండ్లోనే ఓడడం ఈ ఏడాదిలో సింధుకిది ఐదోసారి కావడం గమనార్హం. మిగతా భారత అమ్మాయిల్లో అనుపమ ఉపాధ్యాయ 21-15, 18-21, 21-18తో సహచర షట్లర్ రక్షితపై నెగ్గగా, ఉన్నతి హుడా 8-21, 12-21తో పోర్న్ చోచువాంగ్ (థాయ్‌లాండ్) చేతిలో ఓటమి పాలైంది. పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్ 21-11, 21-18తో వాంగ్ జెంగ్ (చైనా)ను ఓడించి రెండో రౌండ్ చేరాడు. డబుల్స్‌లో ప్రపంచ 15వ ర్యాంక్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ శెట్టి 21-18, 21-10తో కొరియా జంట కాంగ్ మిన్/కిమ్ డోంగ్‌ను చిత్తుచేసి టోర్నీలో శుభారంభం చేసింది. డబుల్స్‌లో హరిహరణ్/రూబన్ కుమార్ జోడీ, మహిళల డబుల్స్‌లో కవిప్రియ/సిమ్రన్ ద్వయం ప్రత్యర్థుల చేతిలో ఓడి ఆదిలోనే ఇంటిబాట పట్టారు.

# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ



టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఇప్పటికే టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చినా, తాజాగా ఐసీసీ విడుదల చేసిన ర్యాంకింగ్స్?లో సత్తా చాటాడు. ఐసీసీ ఆల్?టైమ్ టీ20 ర్యాంకింగ్స్?ను బుధవారం అప్డేట్ చేసింది. విరాట్? టీ20 రేటింగ్స్?ను ఐసీసీ 897 రేటింగ్ పాయింట్స్ నుంచి 909కి పెంచింది. దీంతో విరాట్ అరుదైన ఘనత సాధించాడు.విరాట్ కెరీర్?లో టెస్టుల్లో 937, వన్డేల్లో 911 అత్యుత్తమ రేటింగ్స్. తాజాగా టీ 20 ఫార్మాట్?లోనూ 900 మార్క్ క్రాస్ అయ్యాడు. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్??లో మూడు ఫార్మాట్?లోనూ 900ం రేటింగ్స్ సాధించిన భారత ఏకైక ప్లేయర్?గా విరాట్ కోహ్లీ రికార్డు సృష్టించాడు. ఇక ఆల్‌టైమ్ టీ20 ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ ప్లేయర్ డేవిడ్ మలన్ 919 రేటింగ్ పాయింట్లతో టాప్?లో కొనసాగుతున్నాడు. ఆ తర్వాత స్థానాల్లో 909 రేటింగ్స్?తో విరాట్, సూర్యకుమార్ యాదవ్ ఉన్నారు. కాగా, 2024 వరల్డ్ కప్ ఫైనల్ తర్వాత విరాట్ కోహ్లీ పొట్టి ఫార్మాట్?కు రిటైర్మెంట్ ప్రకటించాడు. కెరీర్?లో 125 టీ20 మ్యాచ్?ల్లో 137.04 స్ట్రైక్‌రేట్‌తో 4,188 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 38 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే విరాట్ గతంలో 2017, 2018లో ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికయ్యాడు.ఇక ఐసీసీ బుధవారం రిలీజ్ చేసిన తాజా ర్యాంకింగ్స్?లో ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ (888) మళ్లీ టాప్ ప్లేస్?కు చేరుకున్నాడు. టీమ్ఇండియా యంగ్ ప్లేయర్లు యశస్వి జైస్వాల్ (801 రేటింగ్స్) ఒక స్థానం కోల్పోయి ఐదో ప్లేస్?లో కొనసాగుతున్నాడు. పంత్ (779 రేటింగ్స్) 8వ, కెప్టెన్ శుభ్?మన్ గిల్ (765 రేటింగ్స్) 9వ ప్లేస్?ల్లో ఉన్నారు. మరోవైపు, బౌలింగ్ విభాగంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 901 రేటింగ్స్?తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో ఉన్న కగిసో రబాడ (851 రేటింగ్స్) బుమ్రాకు మధ్య 50 పాయింట్ల తేడా ఉంది. వెస్టిండీస్‌తో జరిగిన పింక్ బాల్ టెస్టులో హ్యాట్రిక్ సహా ఆరు వికెట్లు తీసిన ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్ ఆరు స్థానాలు ఎగబాకాడు. ఈ క్రమంలో బోలాండ్ ఆరో స్థానంలో నిలిచి కెరీర్‌లో బెస్ట్ ర్యాంకు అందుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లు పాట్ కమిన్స్ (3వ), హేజిల్‌వుడ్ (4వ), నాథన్ లైయన్ (8వ), మిచెల్ స్టార్క్ (10వ) స్థానాల్లో కొనసాగుతున్నారు.

# ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆసీస్ బౌలర్ల హవా!




ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు అభిమానులకు ఇది నిజంగా పండుగ లాంటి వార్త! ఐసీసీ టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్ టాప్ 10లో ఏకంగా ఐదుగురు ఆస్ట్రేలియా బౌలర్లు చోటు దక్కించుకున్నారు. ఇది టెస్ట్ క్రికెట్‌లో ఆ జట్టుకున్న పట్టుకు నిదర్శనం. ప్రపంచ క్రికెట్‌లో ఆస్ట్రేలియా బౌలింగ్ దళం తిరుగులేని శక్తిగా నిరూపించుకుంది. ఐసీసీ తాజాగా విడుదల చేసిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్ 10లో సగం మంది ఆసీస్ బౌలర్లు ఉండటం విశేషం.కెప్టెన్ పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, స్కాట్ బోలాండ్, నాథన్ లైయన్, మిచెల్ స్టార్క్... ఈ ఐదుగురు బౌలర్లు టెస్ట్ క్రికెట్‌లో తమదైన ముద్ర వేసి, ర్యాంకింగ్స్‌లో సత్తా చాటారు. కమిన్స్ 3వ స్థానంలో నిలవగా, అతడి పేస్ భాగస్వామి జోష్ హేజిల్‌వుడ్ 4వ స్థానంలో ఉన్నాడు. ఆసీస్ బౌలింగ్ దళానికి కొత్త బలం చేకూర్చిన స్కాట్ బోలాండ్ 6వ స్థానంలో నిలిచాడు. ఆస్ట్రేలియా టెస్ట్ చరిత్రలోనే అత్యుత్తమ స్పిన్నర్లలో ఒకడైన నాథన్ లైయన్ 8వ స్థానంలో నిలవగా, ఎడమచేతి వాటం పేసర్ మిచెల్ స్టార్క్ 10వ ర్యాంకులో ఉన్నాడు.ఈ ఐదుగురు బౌలర్లు విభిన్నమైన నైపుణ్యాలు కలిగినవారు కావడంతో, ఆస్ట్రేలియా ఏ పిచ్‌పై, ఏ పరిస్థితుల్లోనైనా ప్రత్యర్థులను కట్టడి చేయగల సత్తా చాటుతోంది. వారి నిలకడైన ప్రదర్శన, వికెట్లు తీసే సామర్థ్యం ఆస్ట్రేలియాను టెస్ట్ క్రికెట్‌లో అగ్రస్థానంలో నిలపడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

తాజాగా వెస్టిండీస్ తో ముగిసిన మూడు టెస్టుల సిరీస్ లో ఆసీస్ 3-0తో తిరుగులేని విజయం సాధించింది. ముఖ్యంగా, చివరి టెస్టులో విండీస్ 204 పరుగుల లక్ష్యఛేదనకు దిగగా, ఆ జట్టును 27 పరుగులకు ఆలౌట్ చేయడం ఆసీస్ బౌలర్ల పదునుకు నిదర్శనంలా నిలిచింది.ఇక, ఈ ఐసీసీ టెస్ట్ బౌలర్ల జాబితాలో టీమిండియా పేస్ గుర్రం జస్ ప్రీత్ బుమ్రా నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడా ఉన్నాడు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# 'వార్ 2' కొత్త పోస్టర్ షేర్ చేసిన తారక్




బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న భారీ స్పై థ్రిల్లర్ 'వార్ 2'. ఈ మూవీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2019లో హృతిక్ నటించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ 'వార్'కి ఇది సీక్వెల్‌గా వస్తున్న విషయం తెలిసిందే.
ఈ సినిమాలో హృతిక్ మరోసారి రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించనున్నారు. తారక్ ఈ ఫ్రాంచైజీలో ప్రతినాయకుడి పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఆగష్టు 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రమోషన్స్ మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఈ సినిమా విడుదలకు ఇంకా 30 రోజులే ఉందని తెలుపుతూ.. చిత్రం బృందం కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేసింది. తాజాగా ఈ పోస్టర్‌ను 'ఎక్స్' వేదికగా తారక్ షేర్ చేశారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. యశ్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

## పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందిన కియారా-సిద్ధార్థ్



బాలీవుడ్ నటుడు సిద్ధార్థ్ మల్హోత్రా, నటి కియారా అద్వాణీలకు తల్లిదండ్రులుగా ప్రమోషన్ వచ్చింది. కియారా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని ఈ జంట సోషల్‌మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ముంబై రిలియన్స్ ఆస్పత్రిలో కియారా ప్రసవించింది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. ఈ సందర్భంగా సెలబ్రిటీలు, అభిమానులు వీరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు 2025 ఫిబ్రవరిలో ఈ జంట ప్రకటించారు. 2021లో విడుదలైన 'షేర్షా' అనే చిత్రంలో సిద్ధార్థ్, కియారా కలిసి నటించారు. ఆ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయమే ప్రేమకు, ఆ తర్వాత పెళ్లికి దారి తీసింది.'కాఫీ విత్ కరణ్' సీజన్ 8లో కియారా తన ప్రేమ కథను పంచుకుంది. ఇటలీలో సిద్ధార్థ్ తనకు ప్రపోజ్ చేశాడని తెలిపింది. దీంతో 2023, ఫిబ్రవరి 7న వీరి వివాహం జరిగింది. ఇక సినిమాల విషయానికొస్తే.. కియారా త్వరలో ఎన్టిఆర్, హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న 'వార్-2' సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ఆగస్టు 14న విడుదల కానుంది. సిద్ధార్థ్, జాన్వీ కపూర్‌తో కలిసి 'పరమ్ సుందరి' అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో పాటు అరునాబ్ కుమార్ దర్శకత్వంలో 'వివాన్: ది ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్'లో సిద్ధార్థ్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు.

# విద్యా వ్యవస్థను మార్చిన సినిమా..

## ప్రభుత్వాల్లో కదలిక





సినిమా ఇండస్ట్రీ సమాజంలో ఎంతో కొంత మార్పును తీసుకు వస్తుంది. హీరోల పాత్రల ప్రభావం యూత్ పై ఎక్కువగా ఉంటుంది. చాలా మంది కుర్రాళ్లు సినిమాల్లోని హీరోల పాత్రలను ఆదర్శంగా తీసుకుని మంచి పనులు లేదా చెడు పనులు చేయడం మనం చూస్తూ ఉంటాం. అయితే ప్రభుత్వాలు, వ్యవస్థలు సినిమాలను ఆదర్శంగా తీసుకోవడం ఎక్కడా జరగలేదు. సినిమాల్లో వచ్చే సన్నివేశాలను ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్న సందర్భం ఎక్కడా లేదు. అయితే గత ఏడాది చివర్లో వచ్చిన ఒక మలయాళ సినిమా మొత్తం ప్రభుత్వ విధానాలను మార్చేస్తుంది. వందల ఏళ్లుగా ఉన్న విద్యా వ్యవస్థ తీరును మార్చేసింది. మలయాళ సినిమా 'స్థానార్థి శ్రీకుట్టన్' అనే సినిమా పాఠశాల విద్య గురించి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎలా ఉంటారు అనే విషయాన్ని చూపిస్తూ సినిమా కథ సాగుతుంది. నలుగురు అల్లరి పిల్లల గురించి ఈ సినిమా కథ. వారిని సక్రమమైన మార్గంలో పెట్టే కథాంశంతో ఆ సినిమా సాగింది. శ్రీకుట్టన్ హీరోగా నటించిన ఈ సినిమాకు వినేష్ విశ్వనాథ్ దర్శకత్వం వహించాడు. పీఎస్ జయహరి సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో బ్యాక్ బేంచ్ సిస్టంను తొలగించాలని చక్కని స్క్రీన్‌ప్లేతో చెప్పడం జరిగింది. బ్యాక్ బెంచ్‌ల్లో ఉన్న విద్యార్థులు తమ యొక్క ప్రతిభను చూపించడం లేదు. బ్యాక్ బెంచర్స్ అంటే చదువురాని వారు అనే అభిప్రాయం పడిపోయింది. ఆ విషయాన్ని హైలైట్‌గా చేస్తూ ఆ సినిమాను చేయడం జరిగింది. గత ఏడాది చివర్లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన స్థానార్థి శ్రీకుట్టన్ సినిమా కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునేలా చేసింది. క్లాస్ రూంలో బెంచ్‌లు ఇకపై యూ ఆకారంలో ఉండేలా నిర్ణయం తీసుకుంది. బ్యాక్ బెంచ్ అనేది లేకుండా స్కూల్స్ ని అన్ని క్లాస్‌ల్లో బెంచ్‌ల ఏర్పాటును కేరళ ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఇప్పటికే చాలా స్కూల్స్ లో బ్యాక్ బెంచ్ లు లేకుండా చేసింది. కేరళలో ఇలాంటి విద్యా వ్యవస్థ మార్పులు చాలా స్పీడ్‌గా జరుగుతున్నాయి. అయితే ఇప్పుడు ఈ మార్పు తెలుగు రాష్ట్రాల్లోనూ వచ్చే అవకాశం కనిపిస్తుంది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన గొప్ప నిర్ణయం తీసుకుని బ్యాక్ బెంచ్‌లు లేకుండా చేశారు. ఇటీవల కలెక్టర్ దాసరి హరి చందన సికింద్రాబాద్‌లోని బోయిన్‌పల్లిలోని గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించారు. ఆ సమయంలో తరగతి గదిలో బ్యాక్ బెంచ్ లు లేకుండా చూడాలని సూచించారు. ఇంకా పలు రకాల సూచనలు స్కూల్ ప్రిన్స్‌పల్‌కి ఆమె చేశారు. అందులో ప్రధానంగా క్లాస్‌లోని బెంచ్‌లు ఒకదాని వెనుక ఒకటి కాకుండా సమాంతరంగా టీచర్‌కి అన్ని సమ దూరంలో ఉండేవిధంగా ప్లాన్ చేశారు. ఈ వ్యవస్థ వల్ల పిల్లల్లో ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, బ్యాక్ బెంచర్స్ అనే ఆలోచన తగ్గుతుందని, ముందు బెంచ్ పిల్లలతో సమానంగా తాము ఉన్నామని వారు అనుకుంటారు. తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి విద్యాలో ముందుకు సాగుతారని విశ్లేషకులు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని స్కూల్స్‌లోనూ ఈ బ్యాక్ బెంచ్ అనేది లేకుండా చేయాల్సిన అవసరం ఉందని విద్యా వేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఆకాశవాణితో పాన్ ఇండియా స్టార్!



'కాంతార'తో కన్నడ స్టార్ రిషబ్ శెట్టి తనని తానే పాన్ ఇండియా స్టార్ గా ఆవిష్కరించుకున్నాడు. ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయిన ఆసినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. స్వీయా దర్శకత్వంలో తెరకెక్కించి తొలి సినిమాతోనే టాలీవుడ్ లో పెద్ద స్టార్గా ఎదిగాడు. ఇప్పుడతడితో బడా నిర్మాణ సంస్థలే సినిమాలు నిర్మిస్తున్నాయి. కాంతార చాప్టర్ వన్‌కోసం హెూంబలే ఫిల్మ్స్ 200 కోట్లు ఖర్చు చేస్తుందంటే రిషబ్ శెట్టిని వాళ్లెంతగా నమ్మారు ? అన్నది అర్ధం పడుతుంది. అలాగే హనుమాన్‌సీక్వెల్ గా రూపొందుతున్న జైహమనుమాన్‌లో నటిస్తున్నాడు. ఎంతో మంది నటులు ఉన్న ప్రశాంత్ వర్మ ఏరి కోరి మరీ రిషబెట్ శెట్టిని తీసుకున్నాడు. అలాగే బాలీవుడ్ లో ఛత్రపతి శివాజీ మహరాజ్ స్టోరీని రిషబ్ శెట్టి తెరకెక్కిస్తున్నాడు. ఇవన్నీ ఎలా సాధ్యమవుతున్నాయంటే? కేవలం అతడిలో ఉన్న ప్రతిభతోనే అన్నది సుస్పష్టం. స్టోరీలు..పాత్రల పరంగా రిషబ్ శెట్టి థింకింగ్ ప్రోసస్ యూనిక్ గా ఉంటుంది.రొటీన్ సినిమాలు...రెగ్యులర్ కమర్శియల్ చిత్రాలకు భిన్నంగా ప్రయత్నించం అతడు ప్రత్యేకత. అందుకే అతడిని నమ్మి నిర్మాతలు వందల కోట్లు పెట్టుబడి పెడుతున్నారు. సాధారణంగా పెద్ద స్టార్ అయితే తప్ప ఇంత మొత్తంలో ఇన్వెస్ట్ చేయరు. కానీ రిషబ్ శెట్టి మల్టీ ట్యాలెంటెడ్ పర్సనాల్టీ. నటనతో పాటు డైరెక్షన్ చేస్తాడు. సొంతంగా కథల్ని తానే రాసుకుంటాడు. ఇలాంటి క్వాలిటీలు ఉన్న రేర్ ఆర్టిస్ట్ కావడంతో నిర్మాతలు నమ్మకంగా ముందుకెళ్తున్నారు.

# వీరమల్లు.. క్రిష్ కూడా బిజీబిజీగా..

టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి గురించి అందరికీ తెలిసిందే. తన మేకింగ్ అండ్ టేకింగ్ తో ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. స్పెషల్ ఫ్యాన్ బేస్ సొంతం చేసుకున్నారు. ఇప్పుడు ఘాటీ మూవీతో బిజీగా ఉన్నారు. స్టార్ హీరోయిన్ అనుష్క లీడ్ రోల్ లో నటిస్తున్న ఆ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. అయితే దాని కన్నా ముందు క్రిష్ దర్శకత్వం వహించిన హరిహర వీరమల్లు చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఆ సినిమాలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లీడ్ రోల్ లో నటించారు. భారీ బడ్జెట్ తో ఏఎం రత్నం దర్శకత్వం వహించిన ఆ చిత్రం.. ఇప్పుడు జులై 24న రిలీజ్ కానుంది. ఐదేళ్ల పాటు సెట్స్ పై ఉన్న ఆ మూవీ.. థియేటర్స్ లో మరో ఎనిమిది రోజుల్లో సందడి చేయనుంది. దీంతో ప్రమోషన్స్ చేస్తున్నారు మేకర్స్. అయితే క్రిష్.. వీరమల్లు మూవీకి ముందు దర్శకుడిగా వ్యవహరించారు. మూడేళ్ల పాటు పనిచేశారు. షూటింగ్ ను చాలా వరకు కంప్లీట్ చేశారు. స్క్రిప్ట్ ను సినిమా రూపంలో మార్చారు. ఆ తర్వాత అనూహ్యంగా ప్రాజెక్టు నుంచి తప్పుకున్నారు క్రిష్. దీంతో జ్యోతి కృష్ణ ఆ బాధ్యతలు తీసుకుని సినిమాను కంప్లీట్ చేశారు. కానీ క్రిష్ ను మాత్రం ఎవరూ మర్చిపోరు. సినిమాకు సంబంధించిన పూర్తి అవగాహన ఆయనకు ఉంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఎందుకంటే 75 శాతం చిత్రీకరణ పూర్తి చేశారని టాక్ ఉంది.అయితే ఇప్పుడు వీరమల్లు ప్రమోషన్స్ టైమ్ లో ఆయన కనపడకపోవడంతో సినీ ప్రియులు, అభిమానులు ఫీల్ అవుతున్నారు. ఒక్కటంటే ఒక్క ఈవెంట్ లో కూడా సందడి చేయకపోవడంతో పెద్ద లోటుగా భావిస్తున్నారు. కనీసం ఒక్క ఇంటర్వ్యూ అయినా ఇస్తారని ఆశించినా.. అది కూడా లేదని నెట్టింట కామెంట్లు పెడుతున్నారు. కానీ ప్రమోషన్స్ కు వచ్చినా రాకపోయినా కష్టాన్ని ఎప్పుడూ మర్చిపోమని అంటున్నారు. అదే సమయంలో క్రిష్ కు ఇప్పుడు వీరమల్లు ప్రమోషన్స్ లో పాల్గొనే అంత టైమ్ లేదని మరికొందరు చెబుతున్నారు. ఎందుకంటే ఆయన తెరకెక్కిస్తున్న ఘాటీ ఇప్పటికే పలుమార్లు వాయిదా పడింది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ఇంకా కంప్లీట్ అవ్వకపోవడంతో కొత్త డేట్ ప్రకటించలేదు. దీంతో వాటిని దగ్గరుండి పూర్తి చేస్తున్నారని తెలుస్తోంది. అందుకే వీరమల్లు ప్రమోషన్స్ లో పాల్గొనడం లేదని సమాచారం. మరి నిజమేంటో ఆయనకే తెలియాలి.



# దిష్టి తగిలేలా మెగా కపుల్

టాలీవుడ్ మోస్ట్ బ్యూటీ ఫుల్ కపుల్స్‌లో మెగా హీరో వరుణ్ తేజ్ - లావణ్య త్రిపాఠి దంపతులు ఉంటారు అనడంలో సందేహం లేదు. సుదీర్ఘ కాలం పాటు ప్రేమలో ఉన్న వీరిద్దరూ 2023లో ఇటలీలోని టస్కానీలో వివాహం చేసుకున్నారు. మెగా ఫ్యామిలీ తో పాటు సన్నిహితలు, స్నేహితులు ఈ వివాహానికి హాజరు అయ్యారు. పెళ్లి తంతు వైభవంగా జరిగింది. పెళ్లి వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు తెగ వైరల్ అయ్యాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు వీరిద్దరు కలిసి ఉన్న ప్రతి ఫోటో నెట్టింట వైరల్ కావడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ మధ్య కాలంలో వరుణ్-లావణ్య త్రిపాఠి కలిసి ఉన్న పోటో సోషల్ మీడియా ద్వారా రాకపోవడంతో అభిమానులు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు వరుణ్-లావణ్యల కొత్త ఫోటో సోషల్ మీడియా ద్వారా వచ్చింది. ఎప్పటిలాగే ఈ ఫోటోకు నెటిజన్స్ నుంచి మంచి స్పందన దక్కింది. మెగా ఫ్యాన్స్ ఈ ఫోటోను తెగ షేర్ చేసుకుంటూ లైక్ చేస్తున్నారు. మరికొందరు ఈ ఫోటోలో ఇద్దరు చాలా బాగున్నారు అంటూ కామెంట్ చేస్తున్నారు. లావణ్య త్రిపాఠి ప్రస్తుతం గర్భంతో ఉన్న విషయం తెల్సిందే. మే నెలలో వీరు తాము తల్లిదండ్రులం కాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దాంతో అతి త్వరలోనే మెగా ఫ్యామిలీ ఇంట కొత్త మెంబర్ యాడ్ కాబోతున్నాడు. లావణ్య గర్భవతిగా ఉన్న ఈ సమయంలో మరింత అందంగా కనిపిస్తున్నారు అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోలో వీరిద్దరినీ చూస్తే ఎవరి దిష్టి అయినా తగిలేలా ఉందని కొందరు కామెంట్ చేస్తున్నారు.



# హీరో రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు మృతి



టాలీవుడ్ హీరో రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు (90) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని రవితేజ నివాసంలో నిన్న రాత్రి రాజగోపాల్ రాజు తుదిశ్వాస విడిచారు. దీంతో రవితేజ ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి.
ఈ విషయం తెలిసిన టాలీవుడ్ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. రవితేజ సన్నిహితులు, ఇతర నటులు ఉదయాన్నే ఆయన ఇంటికి చేరుకుని రాజగోపాల్ రాజు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు.రాజగోపాల్ రాజుకు ముగ్గురు కుమారులు కాగా, వారిలో రవితేజ పెద్ద కుమారుడు. రెండో కుమారుడు భరత్ 2017లో కారు ప్రమాదంలో మరణించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613